Registered No. 1118

విడి కాణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

314991

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 16-9-41 మంగళవారము MADRAS, TUESDAY SEPTEMBER 16 1941 ★ No. 166

క్రొత్త జీవితము

అతిమూత్ర వ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల కొలదికాలములోనే, సంవత్సరములకొలది గా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయాబెటిక్, 20 వ శతాబ్దపు గొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచే ఆమోదింపబడినది. తారతమ్యగరిమన (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరము లేకుండ చక్కెరను తగ్గించును

అన్నిచోట్లను మంచి రసాయనిక స్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్సు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

(కోరినవారికి క్యాటలాగు ఉచితము)

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

17-9-41 బుధవారం మొదలు

20 సెంచరీఫాక్సు కంపెనీవారి పంచరంగుల టాకీఫిల్ము

ప్రతిజ్ఞా శూరుడు

The Return of FRANK JAMES

మిస్టర్ హెన్రీ ఫ్రాండా, మిస్ జెనీటీరెనీ.

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తాఫిల్ము చూపబడును.

రాబోవు అరవ టాకీ:—

రాయల్ టాకీస్ వారి

శకుంతల

20—9—41 మొదలు

టెండరులు

కోటప్పకొండ దేవస్థానంలో, బిల్డింగు పనులు వగైరాలు షుమారు రు 2400/-లకు సీలువేసిన టెండర్లు 22-9-41 లేదీ 12 గంటల వరకు, కోటప్పకొండ దేవస్థానంఆఫీసు, నర్సరావుపేటలో, మేనేజరు గారివలన తీసుకోబడును. పూర్తివివరములకు, ఈదినువ చిరునామాకు వ్రాయవలయును.

నర్సరావుపేట 15—9—41 } జి.వి. సూర్యారావు, మేనేజరు.

రామభద్రాపురం, - ఇటికివలస రోడ్డు పైభాగమున, దుమ్ములేకుండ, బిటుమెన్ సెమిగ్రౌట్ వేయుటకు టెండర్లు తీసుకొను కాలపరిమితి 27-9-41 వ తేదీ సాయంత్రము గం 5 ల వరకు హెచ్చింపబడినది.

యస్. టి. జ్ఞానప్రకాశం ఎం. యి. జిల్లాబోర్డు ఇంజనీర్, విశాఖపట్టణం (సౌత్) మహారాణిపేటపోస్టు.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొలి వాటిని హరించి కాలవిశేషనమును చక్కగా కలిగించును. 15 తులిడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అండు కంపెని, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

No. 2

క్షామ నివారణోపాయము

వరుణదేవుడు వాత్సల్యము
చూపని యెడల పాతాళ
గంగను బయటకు దెండు
పాతాళము నుండి నైనను
నీళ్లు యెత్తగల పంపులు

మైయర్సు వే



యను నది మరచిపోకుడు

వాటర్ సప్లయి స్పెషలిస్టు లిమిటెడ్.

1/173, బ్రాడ్వే, పో. బా. 202, మదరాస్.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

రూ 25000/-లు విలువగల చేతిగడియారములు

స్త్రీ, పురుషుల పుస్తకములు ఉచితబహుమతులుగా యివ్వబడును.

మా "నారిజిత్ మాత్రలు" స్తంభీకరణశక్తిగలవి. దాని మొదటిమోతాదుకే మితిలేని ఆనందము దార్ఢ్యము కలుగును. పండుకొనుటకు ఒక్కగంట ముందుగా, యీ అద్భుత ఔషధము సేవించిన, దాని ఫలితమును మీరే ప్రత్యక్షముగా చూడగలరు. శక్తిహీనులు సైతము ఒకక్షణములో మహాత్తర మైనశక్తిని పొందుదురు.

ప్రేంచి భాస్వర తైలము

ఇది ప్రశస్తమైన మాట. నపుంసకత్వము, అంగనైశిథిల్యము మొదలగువాటికి, దీనిని పైన రాచినచో బాగున పనిచేయును. శయనించబోవుటకు ముందు దానిని వాడుచో మంచి ఆనందమును పొందుదురు. అది బలహీనమైన నరములకు తక్షణమే శక్తి నిచ్చును. పాశ్చాత్యులచేతను, భారతీయులచేతను విశేషముగా వాడబడుచున్నది.

ఎవర్ క్లీన్

ఈమందు, శరీరపు యే భాగమునుండియైనను వెంట్రుకలను పోగొట్టును. దీనిని వాడిన చోట, శుభ్రంచియుండునంతవరకు తిరిగి వెంట్రుకలు పెరుగవు. చర్మము పట్టుపలె నున్నగాను, మెత్తగాను నుండును.

ప్రతి ఔషధముయొక్క సీసాపెల రూ. 1—15—0
,, ,, ½ సీసాలపెల ,, 5— 0—0

పోస్టేజి వేరు. పనిచేయనిచో ఖరీదు వాపసుచేయబడును.

షరతు:—మా ఔషధముల వ్యాపనకు ప్రతి సీసాలోను ఒక ఫ్రీమియం రిస్టువాచి బహుమతిగా యివ్వబడును. ఈ మూడు ఔషధములను ఒక్కొక్క సీసా వంతున కొనువారికి, పైన తెల్పిన గడియారములు మూడును, "గర్భాదానపు మొదటిరోజు" అను బొమ్మలపుస్తకము ఉచితముగా పంపబడును.

NARIJIT Karyalia (1/D) Block No. 5, JULLUNDUR CITY.

గురుమందులు

Diploma 1872 - I

Diploma 1900 - II

Diploma 1930 - III

Diploma 1935 - III

60 సంవత్సరములుగ వేరువ్రఖ్యాతులు గడించియున్నవి.

వ్యాధులను సులభముగా నివారించుటలో గురుమందులకు సమమైనది వేరులేదు.

గురు దంతచూర్ణము

రు. 0-1-6, 0-2-6, 6 అణాల పైజులు గలవు.

ఇదియు ఒక దంతచూర్ణమే గదా యని తలంపకుడు. దంతచూర్ణములకెల్ల రాజు. దంత సంబంధమైన రోగములన్నియు నివారణయగును. ఇందు చేరియున్న కాయకల్ప సత్తువను నోటిలోని నరములు పీల్చుటచే సుఖము, బలము, యౌవనము, ముఖ వశీకరము, దీర్ఘాయువు ఇవన్నియు లభించును. గురు దంతచూర్ణము నుపయోగించుట వలన కాయసిద్ధిని పొందవచ్చును.

గురుతైలం

రు. 0—10—0, రు. 0—5—0 పైజులు గలవు.

ఇదియే గురుబాం, ఇదియే మహా అంజనం, ఇదియే మహా సంజీవి యని పేరుప్రఖ్యాతులు పొందినవి. బాములకును, అంజనములకును రాజువంటిది. 210 వ్యాధులకు, పైపూతకును, లోపలికిని ఉపయోగింపవచ్చును.

బిడ్డలకు గురు మందులే రాజు

దీనికి సామ్యము వేరులేదు. ఎట్టి వ్యాధియైనను శీఘ్రముగ నయము కావలెనన్న గురుమందులనే వాడుడు. కడుపున సంకటం, కడుపునొప్పి, గడ్డలు, జన్ని జ్వరము, బేదులు, మున్నగు బిడ్డలకు కలుగు ఎట్టి వ్యాధియైననుసరే — వ్యాధిలక్షణములు, ఆద్యంతము—వివరముగ వ్రాసినచో మేము తప్పక నయముచేయుదుము. సందేహము వలదు.

గురు కె. చుక్కమందు

బుడ్డి 1-కి రూ. 1-0-0

ఇది కక్కువాయిదగ్గులకు సంజీవి. బిడ్డలను ఎక్కువరోజులు ఈ దగ్గుసు లోనుచేయకుడు. శ్వాసకోశము బలహీనమై పోవును. రక్తాశయము స్థూలమైపోవును. ముందు, కఫము, దగ్గు మున్నగు రోగములు వారిని సులభముగ అంటుకొనును.

గురు ఇంద్రకోప సింధూరము

8 డోసులు 1 రూపాయి.

సోదరీమణులారా! గర్భధారణ ఇక అక్కరలేదనుకొన్నవారు, బయట చేరేదినము తప్పిపోయిన, ఆదినమే ప్రారంభించి ఈ సిందూరమును సేవించవలెను. రెండు, మూడు దినములలో బయట చేరుదురు. కఠిన గర్భకోశము గలవారు 8 దినములు సేవించవలెను. రోజు 1-కి 1 డోసు. మరియు ఎట్టికారణముచేతనైన స్రావము తగ్గినట్లు కనిపించినను గర్భములేక 2, 3 నెలల కొకసారి బయటచేరుచుండినను వాని నన్నిటిని ఇది గుణపరచును.

డాక్టరు A. మధురం, గురు ఔషధశాల, తిరుచినాపల్లి.

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారం తులము 1-కి రు. 2/8/-

ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి



ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన హజారీలాల్ చావ్లాగారు పటాన్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికి అసలు బంగారానికీ లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి లాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు, అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు. 7, 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ క్రొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు అసలైన బంగారం కేవల మా వద్దనే దొరకుతుంది. (2-70)

AMERICAN TRADING CO., (3 A. P.) JULLUNDUR CITY

నోటీసులు

Notice Under Sec. 209 A (2) of the Indian Companies Act 1913

In the matter of the Punganur Janopakara Nidhi, Ltd, Punganur.

పైనిధిని వైండప్ చేయవలెనని Extra-ordinary resolution ప్రతిపాదించుటకుగాను 1941 సంవత్సరం సెప్టెంబరు నెల 27-వ తేది శనివారము మధ్యాహ్నము 3 గంటలకు నిధి ఆఫీసులో Extra-ordinary General Body Meeting జరుపబడును. గాన పదిరెయొక్క అందరు షేరుహోల్డరులున్ను, క్రెడిటర్లున్ను సదరు మీటింగుకు దయచేయవలెనని కోరడమైనది.

Punganur, 7—9—41. } (Sd) S. Narayana Rao, Secretary.

మద్రాసు హైకోర్టులో

ఆర్డినరీ ఒరిజినలు సివిలు జ్యూరిస్ డిక్షన్

O. P. No. 162 of 1941

ఇండియను కంపెనీల ఆక్టు VII of 1913 విషయములో నున్ను

రాజమండ్రి సేవనలు బ్యాంకు, రాజమండ్రి, తూర్పుగోదావరిజిల్లావిషయములోన

పిటీషనర్లు:—తడవర్తి పున్నయ్య బ్రదర్సు వారి మేనేజింగు భాగస్తుడు తడవర్తి కాశీ విశ్వనాథము.

చెన్నపురి హైకోర్టువారు పైన తెలియచేసిన వ్యవహారములో ది 11-9-41 న (1) పైన చెప్పబడిన బ్యాంకును ఇండియను కంపెనీల ఆక్టుక్రింద wind-up చేయమనిన్ని (2) ఇందువిషయమై యికముందు జరుపవలసిన యావత్తుచర్యలు రాజమండ్రిలో ఉన్న జిల్లాకోర్టులో జరుపవలయుననిన్ని (3) సదరు చర్య జరుపుటకు తూర్పుగోదావరిజిల్లా అఫీషలు రిశీవరుగారిని అఫీషలు లిక్విడేటరుగా నియమించినామనిన్ని ఉత్తరవు చేసినారు.

కొత్తూరి కామేశ్వరరావు,
బందా శ్రీరామచంద్రరావు,
పిటీషనర్ల అడ్వకేట్లు

బహిష్టు నివారణమువల్ల పైన ఆగిపోయిన గర్భము మున్నగువాటికి "ఋతుప్రవర్తిని" గవర్నమెంటు రిజిస్టర్డు, నిరపాయకరమైనది. ఒకరోజులో చక్కపరచును. రు. 2/- "పర్యతి" సంతాననిరోధమునకు తాత్కాలికమునకు రు. 1/8-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road Bhowanipore. Calcutta. Phone South 308

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు.

ఈ రైల్వేలో కొంతభాగమునకు చుట్టు ప్రయాణములకుగాను మూడువిధములైన 3-వ తరగతి చౌకటిక్కెట్లు 1941 అక్టోబరు 1-వ తేదీనుండి రద్దుచేయబడును.

ఆర్థరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములను ఒకసారివాడిచూడుడు:

1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వప్రమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consutting Physician:—
ఆయుర్వేదభూషణ వెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

వాంటెడ్

WRITE TO-DAY FOR OUR FREE Illustrated Booklet and Prospectus with specimen of our Beautiful Art Calendar's Albums and Earn Rs. 50/- to Rs. 100/- monthly by securing orders. No Risk, No Security. Apply, Glasgow Printing Co., Howrah.

కావలెను

డివిడెండు యిచ్చుచున్న ఒక కంపెనీ తాలూకు షేర్లను విక్రయించుటకు గొరకము గలవారు కావలెను. నిజముగా తగినవారికి మంచి పురోభివృద్ధికలదు. ప్రతిఫలము యెంతకావలెనో తెలుపుచూ దరఖాస్తులు పంపుకొనుడు. Associated Stores Ltd, 3/1 Bankshall St. Calcutta.

నెలకు రూ 50 లు చొప్పున రూ 50-5/2-75 నెక్కలుపైనను, ఒక పైసికిలో ఉంచుకొనదగుతుపై అదనముగా రు 3/-ల వంతున అలవెన్సుపైనను, పని చేయుటకు, సామర్థ్యము అనుభవముగలఒక ఓవర్ సీరు కావలెను. ప్రస్తుతం యీ ఉద్యోగము ఒకసంవత్సరమువరకు నుండును. దరఖాస్తులు, దినువ సంతకము చేసినవారిచే ది 25-9-41 వరకు తీసికొనబడును. దరఖాస్తుదారులు వారివయస్సు, అనుభవము, యోగ్యతలు తెలుపుచు దరఖాస్తు పంపుకొనవలెను.

(సం) కె. రామకృష్ణయ్యచౌదరి, కమీషనరు, గుంటూరు మునిసిపాలిటీ.

పరుపులు దూది

పరుపులు టంపర్లు వస్త్రాల మరమ్మతులు చేయుచు అన్నిరకముల దూది మా వద్ద దొరకును. మాపరీక్షకు, ధరలకు వ్రాసి కనుగొనుడు.

V. C. M. SWAMY CHETTY, & SON, Cotten Waste Merchants, Coimbatore.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

మద్రాసులోను, మద్రాసు రాజధానిలో వున్న వారి బ్రాంచీలయందును, యిప్పుడు యీ క్రింద తెల్పిన వడ్డీ రేట్ల ప్రకారం ఫిక్సెడ్ డిపాజిట్లను తీసుకొనుచున్నారు.

ఒక్కసంవత్సరమునకు... నూటికి సంవత్సరమునకు 2½

రెండుసంవత్సరములకు... నూటికి సంవత్సరమునకు 2¾

CHEMICALS

MINERALS & FERTILISERS

R. S. KOTHARY & Co.

Post. Box. 630. CALCUTTA. PHONE. B.B.562

అమ్మకానికి పుస్తకములు

శ్రీవిజయనగరచరిత్ర కుందూరు ఈశ్వరదత్తుగారు రచించినది. కృష్ణదేవరాయ రాజధానియైన హంపీ విజయనగరము యొక్క ప్రాచీన వైభవమును కన్నులకు కట్టినట్లు వివరించుచున్న చారిత్రకగ్రంథము. అనేక చిత్రములతో సంకలితమైనది.

వెల 1-0-0.

కాంగ్రెసుచరిత్ర గ్రంథకర్త: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య వెల రూ 2-8-0 అఖిలభారత కాంగ్రెసు పుట్టినదాది నిన్న మొన్నటిదనుక ఏబదియేండ్లకాలము గావించిన సంరంభమంతయు విపులముగా ఈ గ్రంథమునందు విశదీకరింపబడియున్నది. కాంగ్రెసు నాయకుల ఉద్యోగములుకూడ సమతోచితముగా ఇందు చేర్పబడియున్నవి. కాంగ్రెసు అధ్యక్షుల బొమ్మలుకూడ ఉన్నవి. కాంగ్రెసువాది యనుకొను ప్రతివ్యక్తియు చదివి తీరవలసిన గ్రంథము ఖద్దరు గుడ్డ పైండు వేయి పుటలు.

ఆంధ్రగ్రంథమాల

7, రంగు శెట్టిస్ట్రీట్, మద్రాసు

గంటల పంచాంగం

శ్రీవృష. సం॥ భాద్రపద బ॥ ఏకాదశి
1941 సం॥ సెప్టెంబరు 17 బుధవారం
బు॥ ఏ ప 1-0 పుష్య రా 8-42 వర్జ్య లేదు.
బ ద్వాదశి సెప్టెంబరు 18గురువారం
గు॥ ద్వా ప 1-0 ఆశ్లే రా 9-12 వర్జ్యం ప 9-46 మొ 11-24 కు.

1941 సం॥ సెప్టెంబరు 16 వ తేది మంగళవారము

రష్యా - ఫిన్లండు

ఫిన్లండు రష్యాతో వేరుగ సంధి చేసుకొనునని, ఇటీవల వదంతులు వ్యాపించెను. గత వత్సరము ఫిన్లండునుండి లాగుకొనబడిన ప్రాంతములను, తిరిగి ఫిన్నిషుసైన్యములు ఇపుడు ఆక్రమించుకొనగల్గెను. ఇంకను యుద్ధమును సాగించుట ఫిన్నులకు అనవసరమను భావమే ఇట్టి వదంతులకు చాలవరకు కారణమై యుండును. అదిగాక, బ్రిటిషు, సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వములు ఫిన్లండుకును రష్యాకును వేరుగ సంధిగుదిర్చి, రష్యాపై ఇపుడున్న ఒత్తిడిని తగ్గించుటకు గావించుచున్న ప్రయత్నములు గూడ కొంతవరకు కారణమై యుండును. ఫిన్లండుప్రభుత్వ వాణిజ్యమంత్రియగు వెయినోటానరుగారు నిన్న గావించిన ప్రకటనను గాంచినయెడల, ఇంతలో అట్టి సంధిప్రసంగముల కెట్టి యవకాశమును లేదని స్పష్టపడును.

ఫిన్లండు వైఖరి యెవరికిని ఆశ్చర్యము గల్గింపనక్కరలేదు. సోవియటు రష్యా గత వత్సరము, ఆకస్మికముగ నిరపరాధియగు ఫిన్లండుపై బడి, దారుణమగు సంగ్రామ హింసలకు గురి జేసెను. ఫిన్లండు రక్షణకు అనుకూలమగు సహజమగు సరిహద్దులను భగ్నపరచి, చాల ప్రాంతమును లాగుకొనెను. దాని ఫలితముగ ఫిన్లండు స్థితి తెరచిన గృహము మాదిరియయ్యెను. అప్పటి సంధి యనంతరము రష్యనులు మిగిలిన ఫిన్లండును గూడ ఆక్రమింప జూచిరనియు, సంధిషరతుల పలుమారు భంగపరచి రనియు ఫిన్నిషు ప్రభుత్వము తలంచుచున్నటుల టానరుగారి ప్రకటనవలన దెలియగలదు. ఈ సంగ్రామమున వైనను, ఫిన్నులు తమ రక్తమును ధారపోసి తిరిగి తమ భూభాగముల నాక్రమించుకొనగల్గిరే గాని, రష్యనులు తమంత దాముగ నాప్రాంతముల వదలలేదు. అందుచే యుద్ధ పరిస్థితులు తిరిగి మరల యవకాశము చిక్కినచో ఫిన్లండును రష్యా వదలిపెట్ట దని ఫిన్నిషునాయకులు అనుమానించుట సహజము. టానరుగారు తమ ప్రకటనలో ఆ యనుమానమును నుపుడు వెల్లడించిరి. ఫిన్లండు సరిహద్దుల రక్షణకు, బ్రిటిషుప్రభుత్వమును అమెరికాయును హామీ చేసెదమని వాగ్దానమొనర్చిన విషయము నిజమే. కాని గతవత్సరము, రష్యా ఫిన్లండుపై మెత్తి వచ్చినపుడు బ్రిటిషు-పరాసు ప్రభుత్వములు ఫిన్లండునకు సహాయము చేయక పోవుట, వారి కట్టినమాట్లు లేక పోవుటచే గాదు. ఫిన్లండునకు సహాయమొనర్చుటకు ఆప్రభుత్వము లెంతయో ప్రయత్నించెను. కాని సాధ్యముగాకపోయెను. బ్రిటనుతో పాటు ఇపుడు ఫిన్లండునకు హామీ చేయదలచిన అమెరికా సంయుక్త రాష్ట్రములు, ఫిన్లండుకు చాల దూరమున నున్నవి. అందుచే నీ వాగ్దానము సైనికాధారపడుట, అంత ఉచితముగాదని ఫిన్లండుప్రభుత్వము వారు భావించియుందురు.

టానరుగారి ప్రసంగము నుండి మరి రెండువిషయములు వెల్లడియగుచున్నవి. ఫిన్లండు జర్మనీతో కలసి గాక, స్వంతముగనే ఈ యుద్ధమును సాగించుచున్నను, తమకు సహాయమొనర్పగల్గినట్టియు, సహాయమొనర్చునట్టియు దేశము జర్మనీ యొక్కటియే యని ఫిన్లండు ప్రభుత్వము తలంచుచున్నది. ఈ మహాసంగ్రామాంతమున నిర్ణయమగు సంధియందే ఫిన్లండుయొక్క స్థిరమగు సరిహద్దులు నిర్ణయము గావలసి యుండు నని వారి తలంపు. కనుక అంతవరకును ఫిన్లండు యుద్ధమును సాగించుచునే యుండును. ఇది మొదటివిషయము. రెండవది ఫిన్లండు 1939 సరిహద్దులతో సంతృప్తిపడి యుండ దను విషయము ఆ సరిహద్దులు తగిన రక్షణ నొసగజాలవని గత సంవత్సరమునందలి సంఘటనలవలన తెలియవచ్చెను. కనుక, అంతకంటె దుర్భేద్యములగు సరిహద్దుల నేర్పరుచుటకు ఫిన్లండు ప్రయత్నించును. ఈ సరిహద్దు లెవ్వియో ఫిన్నిషు అధికారులు తెలుపుటలేదు. కాని లడోగాసరస్సు ప్రాంతమున, కెరీలియను భూసంధి వద్ద తమ పూర్వపు సరిహద్దులవద్ద ఫిన్నిష్‌సైన్యములు ఆగిపోవుటచే ఆ ప్రాంతమున నాటితో ఫిన్నిషు నాయకులు సంతృప్తి చెందెద రని చెప్పవచ్చును. అచటనుండి సైన్యములను లడోగా - ఒనీగా సరస్సుల మధ్య భాగమునకును రష్యను కరేలియా ప్రాంతమునకును మార్చుచున్నారు. దీనినిబట్టి లడోగా - ఒనీగా సరస్సుల మధ్య భాగమును ఒనీగా సరస్సునకు ఉత్తరతీరమునుండి తెల్ల సముద్రము వరకును గల తూర్పు భాగమంతయు, కోలా ద్వీపకల్పములో సహాతమ కవసరమని ఫిన్నిషునాయకులు భావించుచుండవచ్చును. జర్మనులుగూడ ఆ ప్రాంతమును ఫిన్నులకు వాగ్దాన మొనర్చియుండిరి. కనుక ఆ ప్రాంతము నాక్రమించువరకు ఫిన్నులు యుద్ధమును సాగించుచునే యుండవచ్చును. చిరకాలముగ రష్యను స్వాధీనమున నున్న ఈ ప్రాంతములు వదలుకొనుటకు రష్యను లంగీకరింపరు. అందుచే, ఫిన్లండు ప్రస్తుత స్థితిలో జర్మనీని వదలి రష్యాతో సంధి చేసుకొనుట కవకాశము కనుపింపదు.

ఆంధ్రమహాసభ

విశాఖపట్నము ఆంధ్రమహాసభలతో బాటు రాష్ట్రైక రాంధ్రమహాసభగూడజరుగునని ప్రకటించినదాది రాష్ట్రైక రాంధ్రసమస్య ప్రాముఖ్యమును వహించినటుల మాకువచ్చిన లేఖలనుబట్టి స్పష్టమగుచున్నది. ఆంధ్రమహాసభ ప్రత్యేకాంధ్ర రాష్ట్రనిర్మాణమును ప్రధానాశయముగ బనిజేయుచు రాష్ట్రైక రాంధ్రసమస్యల నెంతవరకు సానుకూలము జేయగలదను సంశయము నిసందర్భమున నాలోచింపగును. భారతదేశము స్వరాజ్యము వచ్చినపిమ్మట విదేశములందలి భారతీయుల యోగక్షేమములను గమనించి వారి స్వత్వముల నెటుల గాపాడగలదో, అట్లే, ఆంధ్రరాష్ట్ర నిర్మాణముతో రాష్ట్రైక రాంధ్రసమస్యలను పరిష్కారము గాగలవను మాట నిజము. అయితే అంతవరకును హామీనము ధరించవలసినపని లేదు. ఆంధ్రమహాసభ చేయదగిన పని యెంతయో కలదు.

ఆంధ్రులు బ్రిటిషు రాష్ట్రములందును స్వదేశ సంస్థానములందును గలరు. నైజాం సంస్థానమునందు ఆంధ్రమహాసభ యేటేటను సమావేశమగుచు అక్కడగల 65 లక్షలమంది ఆంధ్రుల బాగోగులను గురించి పనిచేయుచున్నది. ఆ సభకును బ్రిటిషురాష్ట్రములందు ప్రబలిన ఆంధ్రోద్యమమునకును సంబంధము లేదని ఘంటాపథముగ జెప్పబడుచుండెను. ఇకను మైసూరు ఆంధ్రులీ మధ్యనే యొక ఆంధ్ర సభయమును నిర్మించిరి. వారు తమ సమస్యలను దామె పరిష్కరించుకొన బ్రయత్నించెదరు. ఈ సంస్థానములందలి ఆంధ్రుల సమస్యలు తదధీనులచిత్తముమీద నాధారపడియుండును. అయినను, ఆయాసంస్థానములం దాంధ్రసభలు పనిచేయుచున్నను, మాతృకయైన ఆంధ్రమహాసభ సంస్థానములందలి ఆంధ్రుల సమస్యలను గురించి తీర్మానములు గావించి నైతికముగ బలము నొసంగుచు బహుళాంధ్రప్రజాభిప్రాయమును స్పష్టము జేయ వలసిన యవసరముగలదు. ఇకను దక్షిణ దేశమున తమిళనాడులోను, బొంబాయిలోను, మధ్యరాష్ట్రములందును, కలకత్తాలోను, బర్మాలోను గల ఆంధ్రుల సమస్యలను స్పష్టీకరించి ఆంధ్రమహాసభయందు తీర్మానములజేయుటయేగాక రాష్ట్రప్రభుత్వముద్వారా యితర రాష్ట్రముల ప్రభుత్వములకు వానిని దెలియజేయుచు న్యాయము గలుగునటుల జేయవచ్చును. ప్రస్తుతము ప్రజాహిత ప్రభుత్వములీ రాష్ట్రములందు లేకపోయినను యీ తీర్మానములను ఆయా ప్రభుత్వములకు దెలియజేయవచ్చును.

ముఖ్యముగా మన రాష్ట్రమునందే దక్షిణాంధ్రసమస్య గలదని మరువరాదు. వారిలో మాతృభాషాభిమానమును గలుగజేసి అందుకు పాఠశాలల నేర్పరచి, ప్రత్యేకము పత్రికను స్థాపించి శ్రీ సాధు వరదరాజం పంతులుగారు చాల సంవత్సరములనుండియు పనిచేయుచుండిరి. బొంబాయి ఆంధ్రులును విశ్వకళాపరిషత్తులో మెట్రిక్యులేషను పరీక్షకు తెలుగును పరీక్షాంశముగ నుంచునట్లును, బొంబాయి కార్పొరేషను ప్రాథమిక విద్యాలయములను స్థాపించునట్లును ఆందోళనజేసి సఫలులైరి. ఈ యంశములను స్థానికాంధ్ర ప్రముఖులు సాధించుటకు నెన్నిప్రయత్నముల జేయుచున్నను మన ఆంధ్రమహాసభ యు ప్రత్యేకము శ్రద్ధవహించుట ముఖ్యము. ఆ యవసరము నిప్పటివైనను ఆంధ్రమహాసభానిర్వాహకులు దెలుసుకొనుట యుక్తముగ నున్నది. అయితే యీ సభకు రాష్ట్రైక రాంధ్రులు వివిధరాష్ట్రములనుండియు సంస్థానములనుండియు సర్దుదెంచి ప్రత్యేకముగ నా సమస్యలను గురించి తీర్మానముల జేయుటకు దోడ్పడుట ముఖ్యము.

ఈ సందర్భమున నొక సూచన మాత్రము జేయుగోరెదము. ప్రత్యేకముగ రాష్ట్రైక రాంధ్ర మహాసభను జరుపుటను మాని ఆంధ్రమహాసభకే రాష్ట్రైక రాంధ్ర మహాశయులు అధ్యక్షులనిగా నెన్నుకొని వారి అధ్యక్షతనే ఆంధ్ర సమస్యలన్నింటిని చర్చించి తీర్మానించుట భావ్యమని తలంచెదము. ఏ రాష్ట్రమునందున్నను ఆంధ్రుడు ఆంధ్రుడే.

కంబళ్లు

అ. భా. చరఖాసంఘం సోల్లర్లకు అమ్మవచ్చునా?

మహాత్ముని భావ స్పష్టీకరణం

కాంగ్రెసు విధానమునకు విరుద్ధంకాదు

లాహోరు, సెప్టెంబరు 13:— సింధురాష్ట్రమునందలి అ. భా. చరఖా సంఘశాఖలు కొన్ని సైనికుల ఉపయోగమునకై కంబళ్లు నేయుట కంగీకరించియుండెను. కాంగ్రెసులో సంతర్భాగమను సంస్థలు యిట్లుచేయుట యుక్తమాయని లాహోరు కాంగ్రెసువాది యగు శ్రీ పురాణచందుగారు ప్రశ్నింపగా మహాత్ముని పక్షమున కే. ఎల్. మష్రూవాలాగారు ప్రత్యుత్తరమొసంగుచు ప్రభుత్వము వారితో కాంగ్రెస్‌వాదులు వర్తక వ్యాపారములు చేయువిషయమై భారతజాతీయ మహాసభయొక్క పాలిసీని వివరించుచున్నారు.

శ్రీమష్రూవాలాగారి ఉత్తర మీ విధముగానున్నది:—

సైనికుల ఉపయోగమునకై ప్రభుత్వమువారికి కంబళ్లు నేసి పెట్టుటకు సింధు అ. భా. చరఖాసంఘము అంగీకరించియుండిన మాట వాస్తవమే. గాంధి మహాత్మునికి ఎరుకతోను, సంపూర్ణాంగీకారముతోను ఇట్లుచేయ బడెను. సింధుశాఖ ఇట్లుచేయుట సత్యాగ్రహోద్యమ సూత్రముల కనుగుణమా యని ప్రశ్నించినవారు మీరొక్కరే కాదు. ఇందువిషయమై మీరు సంజాయిషీ కోరుట యుక్తమే.

సత్యాగ్రహముయొక్క పరిమితవ్యాప్తి

ఈ విషయమును అర్థము చేసుకొన వలెనన్న ప్రస్తుత సత్యాగ్రహము యొక్క హద్దులను బాగుగా గ్రహింపవలసియుండును. స్వాతంత్ర్యము రానంతవరకు యుద్ధమునకు సంపూర్ణముగా సహాయము నిరాకరించుట సాధ్యముకాదు. తపాలాబిళ్లలు కొన్నప్పుడును, రైలుమీద ప్రయాణము చేయునప్పుడును, పెట్రోలులేక నిప్పుపెట్టెలు కొన్నప్పుడును మనము, మనకిష్టమున్నను లేకపోయినను, యుద్ధమునకు తోడ్పడుచునేయున్నాము. నిర్బంధముగా భీమా చెయించుకొనవలసినప్పుడుగూడ మనము యుద్ధమునకు తోడ్పడుచున్నాము. ఈపరోక్ష సహాయము మనకు తప్పటలేదు. తిరుగుబాటు గావించుటకు నిశ్చయించినప్పుడే యిది సాధ్యమగును. కాని ప్రస్తుతోద్యమము యొక్క ఉద్దేశ్య మిదిగాదు.

ఐచ్ఛికముగా యుద్ధమునకు యెట్టి సహాయము చేయవలదని ప్రజలకు సలహా యిచ్చు హక్కును ప్రకటించుట మాత్రమే ప్రస్తుత సత్యాగ్రహోద్యమము యొక్క ఉద్దేశ్యము. యుద్ధములో సైనికులుగా నేరియు, యుద్ధసిద్ధులకు ద్రవ్యమొసంగియు, యుద్ధబుణములకు ద్రవ్యమొసంగియు ప్రజలు ఐచ్ఛికముగా యుద్ధమునకు తోడ్పడుచున్నారు. ఇట్టివారిలో నైతేము, సలహా నిచ్చుట మాత్రమే కాంగ్రెసు ఉద్దేశ్యము. పిక్కటిలుచేయుటగాని, యుద్ధమునకు అనుకూలురుగానున్నవారు చేయుసభలలో అల్లరి చేయుట గానిమనసంకల్పముకాదు. యుద్ధము విషయమై మనఅభిప్రాయము తెలుపుటకు మనకు స్వాతంత్ర్యము కలదని ప్రకటించుటయే మన ఆశయము.

ప్రభుత్వమువారితో వ్యాపారము

ప్రభుత్వమువారితో వ్యాపారముచేయుట చందాలిచ్చుటవంటిది కాదు. ఇవి క్రయవిక్రయములక్రిందికివచ్చును. మీరు కాగితపువర్తకులనుకొనుడు! మీ వద్ద కాగితము కొనువారు ప్రభుత్వమువారేయైనను, వారు ఈ కాగితము నేమి చేతురు? సాధారణ వాఙ్మయమును ముద్రింతురా? లేక యుద్ధమునకు సంబంధించిన వాఙ్మయమును ముద్రింతురా? అని మీరు విచారించుచుందురా? సాధారణసమయములలో కాగితము పాఠములఉపయోగమునకు పనికి వచ్చునదై యున్నది. ఈ విధముగానే గోనుమలు, కంబళ్లు మున్నగునవి. మీరుతుపాకులను తయారు చేయువారగుచో భేద ముండదు. తుపాకులకు యుద్ధములో తప్ప వేరు ఉపయోగము లేదు.

ద్రవ్యము పుచ్చుకొని ఒక వస్తువును మీరు అమ్ముచో కొనువారికి మీరు చేసినమేహర్బానీయేమియు లేదు. చందాయిచ్చినను, బుమిచ్చినను మీరు దాక్షిణ్యము చూపుచున్నారు.

ఇంకొకవిషయము జ్ఞాపకముంచుకొనవలసినది. ప్రభుత్వమువారిని చిక్కులు పెట్టుటకు యీ ఉద్యమము ప్రారంభింపలేదని స్పష్టముచేయబడియుండెను. మీరు వర్తకులై, అమ్మకమునకు గాను వస్తువులు ఉత్పత్తి చేయువారనుకొనుడు. ఒకానొకనికి ఈ వస్తువులు చాల అవసరమని మీకు తెలియును. అతడు మీ వస్తువులకు తగినధర యివ్వగలడు ఈతనికిని మీకును యేవో భేదాభిప్రాయములున్నకారణముచే తమీరు మీ వస్తువులనతనికి అమ్ముట కనిరాకరించుచో అతని చిక్కులు పెట్టనుద్దేశించినవారుకారా? అతని యిబ్బందులు పెట్టుటకు సిద్ధాంతములనే కరువుపెట్టినవారు కారా? ప్రస్తుత సత్యాగ్రహముయొక్క ఉద్దేశ్యము మాత్రమిదిగాదని యిదివరకు లక్షసారులు తెలుపబడియుండెను.

ప్రస్తుత సత్యాగ్రహము పరిమితవ్యాప్తి కలిగియున్నది. కనుక, గాంధిగారు చెప్పు దౌర్జన్యరాహిత్య కారణములవల్లను కాంగ్రెస్‌వారి రాజకీయ అసంతృప్తి కారణములవల్లను యుద్ధములో మనము ప్రమేయము కలిగించుకొనకుండుటకును, మన దేశస్థుల ఉపయోగార్థము వస్తువులను సరసమైన ధరకు అమ్ముటకును నైరుద్ధ్యములేదని మీకిప్పుడు స్పష్టమగునని తలచుచున్నాను.

ఇంకను మీకు సంశయములున్నచో అడుగవచ్చును. సంశయములన్నియు తొలగిన యెడల ఈ ఉత్తరమును యితరులకు చూపవచ్చును.

పురాణచందు సంతృప్తి

పైలేఖను పత్రికలకు విడుదలచేయుచు పురాణచందుగారు ఒక ప్రకటన గావించుచున్నారు. శ్రీ మష్రూవాలాగారొసంగిన ప్రత్యుత్తరము తనకు సంశయవిచ్ఛేదముగా వించెనని ఆయన తెలుపుచున్నాడు. వినను, సత్యాగ్రహుల సంశయములను, ప్రజలసంశయములను వేరువేరుగా తొలగించుటకు వీలుకానందున తాను లేఖను పత్రికలకు పంపుచున్నట్లు ఆయన చెప్పుచున్నాడు. (అ. ప్రె.)

బూలాభాయి విడుదల

బొంబాయిప్రభుత్వం ఉత్తరవు

అనారోగ్యకారణములు

బొంబాయి, సెప్టెంబర్ 16:— బొంబాయి ప్రభుత్వమువారు శ్రీ బూలాభాయిదేశాయిగారిని అనారోగ్యకారణములచే విడుదలజేయుచు నుత్తరువుజేసిరి.

ఈసందర్భమున ప్రభుత్వమువారు ఉత్తరువు జేయుచు శ్రీ బూలాభాయి దేశాయిగారిని జెయిలులోనుండిన ఆరోగ్యమునకు భంగము గల్గునని సలహా యీయబడినందున, అనారోగ్యకారణములచే విడుదలజేయుట కుత్తరువుజేసినటుల దెల్పిరి.

రష్యా-ఫిన్లండు యుద్ధవిరామము

అమెరికా సం. రా. ప్రయత్నించుట

న్యూయార్కు, సెప్టెంబరు 15:— రష్యా-ఫిన్లండు యుద్ధ విరామము నకై అమెరికా సం॥ రా॥ ల ప్రభుత్వము వారు ప్రయత్నించు చుండిరని వర్తమాన టెలిగ్రాము పత్రిక వాషింగ్టన్ విలేఖరి తెలుపుచున్నాడు.

క్రొత్త అరువుకవులు వ్యయము

రూజ్వెల్టుగారి సందేశము

గురువారంనాడు

వాషింగ్టను, సెప్టెంబరు 15:— అరువుకవులు వ్యయమునకుగాను 700 కోట్లడాలర్లు గాక ఇప్పుడు మరి 600 కోట్లడాలర్లు అవసరమని కాంగ్రెసు సభకు రూజ్వెల్టుగారు గురువారం సందేశము పంపుదురని టేబర్న్‌గారు చెప్పిరి.

స్వారి రాజకీయ అసంతృప్తి కారణములవల్లను యుద్ధములో మనము ప్రమేయము కలిగించుకొనకుండుటకును, మన దేశస్థుల ఉపయోగార్థము వస్తువులను సరసమైన ధరకు అమ్ముటకును నైరుద్ధ్యములేదని మీకిప్పుడు స్పష్టమగునని తలచుచున్నాను.

ఇంకను మీకు సంశయములున్నచో అడుగవచ్చును. సంశయములన్నియు తొలగిన యెడల ఈ ఉత్తరమును యితరులకు చూపవచ్చును.

పురాణచందు సంతృప్తి

పైలేఖను పత్రికలకు విడుదలచేయుచు పురాణచందుగారు ఒక ప్రకటన గావించుచున్నారు. శ్రీ మష్రూవాలాగారొసంగిన ప్రత్యుత్తరము తనకు సంశయవిచ్ఛేదముగా వించెనని ఆయన తెలుపుచున్నాడు. వినను, సత్యాగ్రహుల సంశయములను, ప్రజలసంశయములను వేరువేరుగా తొలగించుటకు వీలుకానందున తాను లేఖను పత్రికలకు పంపుచున్నట్లు ఆయన చెప్పుచున్నాడు. (అ. ప్రె.)

రష్యాకు అమెరికను రాయబారవర్గం

లండను చేరుట

రష్యాకు పోవు బ్రిటిష్ రాయబారవర్గ సభ్యులు

లండను, సెప్టెంబరు 15:— అమెరికా ప్రభుత్వం తరఫున రష్యా ప్రభుత్వముతో సంప్రతించుటకై అమెరికా నుండి ఒక రాయబారవర్గము పంపబడెను. ఈ రాయబారవర్గము విమానములపైనే లండను చేరెను.

ఈ రాయబారవర్గమునకు (1) ఆవెరిల్ హారిమన్‌గారు అధ్యక్షులు, వీరుగాక (2) అడ్మిరల్ విలియం హారిసన్ స్టాన్లీగారు (అమెరికా సం॥ రా॥ నౌకాదళాధికారులు (2) మేజరు జనరలుజేమ్సు హెచ్. బర్న్సుగారు (అమెరికా సం॥ రా॥ పెట్టనైన్యాధికారులు) (3) విలియం యల్. బాట్‌గారు, (అమెరికా సం॥ రా॥ యంత్రాగారోత్పత్తి నిర్వహణశాఖాధికారులు.

వీరు లండన్‌లో దిగగానే విమానాశ్రయంవద్ద వీరికి స్వాగత మొసగబడెను. బ్రిటిషు విదేశాంగమంత్రి యీడెనుగారును, సప్లయిశాఖామంత్రి లీవరుబ్రూకుగారును, విమానశాఖా సహాయకార్యదర్శి యగు కాప్టెను హెగోల్డు బెల్ఫరుగారును, ఇంగ్లాండులోనున్న అమెరికను రాయబారియగు విసాంటుగారును, ఇంగ్లాండులోనున్న రష్యను రాయబారియగు మెయిస్కీగారును అమెరికాలోనుండే రష్యను రాయబారియగు ఓమాంస్కీగారును ఇంకను ఇతర ప్రముఖులును విమానాశ్రయమువద్దకు విచ్చేసిరి.

హారిమనుగారి కార్యక్రమం

వీలైనంత త్వరలో మాస్కో నగరానికి చేరవలెనని ఆతురత జెందుచున్నాను. ఈ అమెరికను రాయబారవర్గము ఇంగ్లండులో బ్రిటిష్ సప్లయిశాఖామంత్రి యగు లీవరుబ్రూకుగారితో కొంత సంభాషించి, అటు పిమ్మట రష్యాకు వెడలిపోవును-అని హారిమనుగారు చెప్పిరి.

బ్రిటిష్ రాయబారవర్గ సభ్యులపేర్లు

హారిమెనుగారు లండనులో దిగిన కొలది గంటలకు బ్రిటిష్ రాయబారవర్గ సభ్యుల పేర్లు ప్రధానమంత్రి కార్యాలయమునుండి ప్రకటింపబడెను. ఈ బ్రిటిష్ రాయబారవర్గము రష్యాకు పోవును ఈ రాయబారవర్గములో యీక్రిందివారు చేరియున్నారు. (2) లీవరుబ్రూకుప్రభువు అధ్యక్షుడు మిగిలినవారు యీవరకే మాస్కోనగరం చేరుచున్నారు వారిపేర్లు వరుసగా (1) లెఫ్టినెంటు జనరలు యఫ్ యన్. మాసను మాక్ఫార్లేనుగారు, (2) రియర్ అడ్మిరలు సి. జే. ఏ. మైట్లన్‌గారు. (3) వైసు మార్షలు ఎ. సి. కాలీరుగారు. వీరుగాక యిప్పుడు లీవరుబ్రూకు ప్రభువుగారివెంట (4) కాప్టెను హెచ్. హెచ్. బాల్ఫరుగారు (విమానశాఖాసహాయ కార్యదర్శి), (2) మేజరు జనరలు సర్ హేస్టింగ్సు ఇస్మేగారు సైనికశాఖాలోని సీనియర్ ఆఫీసర్, (3) జనరలు జి. హెచ్. మాక్రడీగారు, సామ్రాజ్య సైనిక శాఖాసహాయాధిపతి.

అమెరికాయున్ను ఇంగ్లాండున్ను ఏవిధమైన సహాయమును రష్యాకు చేయవలెనో రష్యాప్రభుత్వంతో సంప్రతించి నిర్ణయించవలెనని రూజవెల్టుగారును, చర్చిలుగారును కలసి ఒకమాసందినముల క్రిందసమాలోచించి నిర్ణయించియుండిరి. ఆ నిర్ణయమునకు స్టాలిన్ అంగీకరించెను. అందువల్ల యీ అమెరికను రాయబారవర్గం యీ బ్రిటిషు రాయబారవర్గం రష్యాకుపోవుచున్నది.

సర్ ఏ. రామస్వామి మొదల్యారు

సిమ్లా, సెప్టెంబర్ 15:— తన సోదరుడగు మదరాసు మెడికలు కాలేజి ప్రిన్సిపాలు డా॥ లక్ష్మణస్వామి మొదల్యారుగారు చాలా జబ్బుగానున్నట్లు వార్త తెలిసినందున ఇండియాప్రభుత్వ గౌణ జ్యపభ్యుడు సర్ ఏ. రామస్వామి మొదల్యారుగారు యీవాళ సాయంత్రం సిమ్లా వదలి మదరాసుకు పయనమైరి.

జి. లక్ష్మీనరసమ్మగారి అరెస్టు

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, సెప్టెంబర్ 16:— శ్రీ గోనుపంట్ల లక్ష్మీనరసమ్మగారు, గో. సుబ్రహ్మణ్యం, తూర్పుకృష్ణాకాంగ్రెసు ఏజెంటుగారి భార్య, నిన్న సాయంకాలం సత్యాగ్రహంచేసినందున అరెస్టుచేయబడెను. నేడు వైకలూరులో సబుడివిజనలు మేజస్ట్రేటుగారిపక్షవిచారణకై పంపబడిరి.

ఆమె సత్యాగ్రహం చేయుటకు యిదే రెండోసారి.

* వ్యాఖ్యలు - విమర్శలు *

తాను జీవించివుండగనే తన గొప్పతనం ప్రజలచాత సుస్థింపబడి తన కీర్తివల్లరులు దశదిశలా వ్యాపించే అదృష్టం ఏ కొద్దిమంది భాగ్యశాలురకో గాని కలగదు. అందులోనూ శత్రులచేతా, మిత్రులచేతా సర్వేసర్వత్రా సార్వజనీనంగా కొనియాడబడే వ్యక్తులు మరీ విరళంగా వుంటారు ఏ దేశంలోనైనా. అట్టి మహాభాగ్యశాలుల్లో రాజాజీ గారొకడు. (హిందీభాష కూడదనే తమిళ భ్రాతలేమన్నా 'రాజాజీ' అనే పేరే నవ్యంగా నాజూకుగా, మద్దుగా, ముచ్చటగా వుంది. కాబట్టి అలాగే పిలుద్దాం-శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి గారిని).

* * *

కమలాకరంలో కమలాలు సూర్యోదయంతో వికసించినట్లు గాంధి శకోదయంతో భారతరాజకీయ రంగంలో వివిధరాష్ట్రాల్లోనూ పెక్కుమంది నాయకులు పైకెక్కి వచ్చారు. జవహర్‌లాలొక్కడిని తప్పిస్తే తక్కిన వారందరిలో రాజాజీ ఉన్నతోన్నత స్థానం అలంకరించాడనటానికి సందేహంలేదు. అంతకుపూర్వం న్యాయవాదవృత్తిలో స్థానికంగా ఘనుడనిపించుకున్నా గాంధిజీ రాజకీయరంగంలోకి రాకముందంతా రాజాజీ అజ్ఞాతవాసంలోనే వున్నాడని చెప్పవచ్చు.

* * *

రాజాజీ చిత్రపటం దక్షిణభారతహిందీ ప్రచారసభాభవనంలో ప్రతిష్ఠాపన చేస్తూ తిరువాన్కూర్ దివాన్ సచివోత్తమ సర్. సి. పి. రామస్వామి అయ్యరుగారూ తదితర ప్రముఖులూ చేసిన ఉపన్యాసాలూ, సందేశాలూ రాజాజీయొక్క సాహసానికి శక్తిసామర్థ్యాలకూ సర్వతోముఖపాండిత్యానికి ప్రబల నిదర్శనమని వేరే చెప్పవక్కరలేదు. సందేశాలంపినవారిలో పిల్లిగ్రాస్ట్రీలకూ వేర్వేరు పక్షాలకు చెందిన భారతనాయకులనేకులుండటం రాజాజీయొక్క సుప్రసిద్ధికి తార్కాణం.

బానిసత్వంలో వుండి భారతవర్షం నానాశాఖల్లోనూ విశ్వవిఖ్యాతి నార్జించగలిగిన మహావ్యక్తులు కొందరిని ప్రభవించగలగటం సామాన్య విషయం కాదు. ప్రస్తుత కాలంలో భారతదేశంలోవుండే అత్యంత ప్రతిభాశాలుల్లోనూ, అసాధారణ ప్రజ్ఞావంతుల్లోనూ రాజాజీగారిని ముందు పేర్కొనటం అతిశయోక్తి అనిపించుకోదు. వీరి సరళగ్రబుద్ధికీ, వాక్చమత్కృతికీ కార్యదక్షతకూ స్వదేశీయులేకాక విదేశీయులూ, ఉన్నతాధికారులుకూడా జోహారులిచ్చారు.

* * *

రాజాజీ చాలా విచిత్రప్రకృతికలవాడు. సామాన్యదృష్టికి అతడు సంపూర్ణంగా అర్థంకాడు. అదర్శాన్నీ, వాస్తవికదృష్టినీ మేళవింపుచేయడమే అందుకు కారణం. అతని ఆదర్శం అత్యున్నతమైంది. కాని, అంతమాత్రాన నిజపరిస్థితులను లెక్కచెయ్యక పగటికలలు కనేవాడుకాడు. తల ఆకాశంలో వున్నా పాదాలు నేలమీదనించే లేవ నివ్వనివాడు రాజాజీ. తాను ఉద్ధరింపబడటమేగాక, తనతోడి వారిని ఉద్ధరించ బూనుకున్నవాడికి ఈ వేదాంతమే జీవితంలో అవలంబ్య మౌతుంది.

* * *

ఈతడు త్యాగీ, భోగీకూడాను. భారతప్రజాకోటి తమనాయకాగ్రగణ్యులకు సమర్పించగల పూజాద్రవ్యాల్లో, కట్టిబెట్టగల మహాగౌరవాల్లో భారతజాతీయ మహాసభాధ్యక్షపదవినిమించిన ఉన్నతస్థానం మరొకటి లేదు. అలాంటి భారతకాంగ్రెసు సభాధ్యక్షతను బుద్ధిపూర్వకంగా నిరాకరించినవాడు రాజాజీ. ఏనా, మదరాసురాష్ట్ర ప్రధానామాత్యపదవిని తుదముట్ట నిగ్రహించినవాడూ రాజాజీ. అవసరమైతే అంగోస్త్రమూత్రుడై ఆశ్రమంలోకిపోగలడు. అనుకుంటే అమాత్యశేఖరుడై వెలగగలడు. ఇదొకవిధమైన వింత పైరాగ్యం.

రాజాజీలో మరొక గుణవిశేషంకూడా వుంది. ఈతడు స్వరాష్ట్రమైన తమిళనాడును, స్వభావమైన తమిళభాషనూ ఎంతగా ప్రేమిస్తాడో మాతృదేశమైన భారతభూమినీ జాతీయభాషయైన హిందీభాషనూ అంతగాఢంగానే ప్రేమిస్తాడు. ఈతని ద్రవిడదేశాభిమానంగానీ, తమిళభాషా పాండిత్యంగాని పైరెంటికీ అడ్డురాకపోవటం విశేషం

* * *

రాజాజీ సంస్కరణకు ఎంత సుముఖుడో మన ప్రాచీన సంస్కారానికికూడా అంత విధేయుడే. ఒకవంక కుల, మత, భాషా వివక్షణచేయని నవీనుల్లో నవీనుడు. మరొకవంక భారతమహత్వానికి పట్టుకొమ్మలైన ఉపనిషత్సారాన్ని అనుభవంలో పెట్టగల సమర్థుడితడు. రాజాజీ అజాతశత్రువనలేం గాని అతని శత్రువులు కూడా అతనిని మెచ్చుకోకపోలేరు. ఈ సమన్వయమే, ఈ ద్వంద్వతత్వమే అతనిని సామాన్యులకు దుర్గ్రాహ్యుణ్ణిగా కూడా చేస్తుంది.

* * *

సి. ఆర్. ను గురించి సర్ సి. పి. చేసిన ప్రశంసలో ఆత్మస్తుతికి తావులేకుండావుంటే అది యింకా రాణించివుండేది. రాజాజీ ఒకప్పుడు తనశిష్యప్రాయుడని రామస్వామి అయ్యరు చెప్పుకున్నాడు. డాక్టర్ సుబ్బరాయన్ గారన్నట్టు భావికాలంలో రామస్వామే రాజాజీకి శిష్యుడౌతాడేమో ఎవరు చూశారు? ఓడలు బండ్లు అవుతవి, బండ్లు ఓడలు అవుతవి.

* * *

ఇప్పుడు మీరంతా హిందీయొక్క ప్రాముఖ్యాన్ని గ్రహించారు. కాని ఏనాడో నేను మరికొందరితోబాటు హిందీ భాషా వశ్యకతను సూచించానని పదిహేత్తేండ్ల రామస్వామి అయ్యరు చెప్పుకున్నాడు. హిందీ భాషావశ్యకతకు అప్పటికంటె యిప్పుడు అధికమైందే గాని తక్కువకాలేదే. సర్ సి. పి. కి మాత్రం హిందీపై అభిమానం కుంటువడ్డదేం?

* * *

సర్ సి. పి. చేసిన ప్రశంసలో ఆత్మస్తుతికి తావులేకుండావుంటే అది యింకా రాణించివుండేది. రాజాజీ ఒకప్పుడు తనశిష్

ఖార్కోవు ముట్టడింపబడునా ?

క్రెమెన్‌చగ్గును రష్యనులు విడిచిపెట్టిరి

6 జర్మనునావలు ముంచివేయబడెను

కీవునగరమునకు శత్రువ్యూహములవల్ల అపాయము

జర్మనుసేనలు నీపరునదిని దాటి తూర్పుతీరమునందున్న క్రెమెన్‌చగ్గుకు చేరి. ఆ పట్టణమును రష్యనులు ఖాళీచేసినట్లుగా రష్యనులు ప్రకటించిరి. ఇది రైలుజంక్షను. ఇందువల్ల దీనికితూర్పుగానున్న ఖార్కోవు అను చాలా ముఖ్యమైన పట్టణమును ముట్టడించుటకు జర్మనుసేనలు ముందుకు సాగిపోవుటకు వీలు కలదు. ఖార్కోవునగరంలో చాలా ముఖ్యమైన పెద్ద ఫ్యాక్టరీలు కలవు.

కీవునగరం అంతకంతకు ఎక్కువగా ముట్టడింప బడుచున్నది. కీవునగరానికి శత్రువులవల్ల, అపాయము కలుగనున్నది.

లెనిన్‌గ్రాడు నగరంవద్ద యుద్ధం తీవ్రముగా జరుగుచున్నది. నగర పరిసర దుర్గములను భేదించుటకు జర్మనులు ఎక్కువగా పోరాడుచున్నారు.

లండను, సెప్టెంబరు 15:—

నీపరునదిని జర్మనులు దాటి తూర్పుతీరమున ఉన్న క్రెమెన్‌చగ్గు అను పట్టణమును పట్టుకొనిరని రష్యనులు ప్రకటించిరి. క్రెమెన్‌చగ్గు అను పట్టణము యూక్రేన్ పరగణాలో ఉన్నది. ఇచట అనేక ఫ్యాక్టరీలు కలవు.

మాస్కోలోని రూటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

నీపరునదిని జర్మనులు ఒక్కచోటనైనా దాటగలిగినారని ఇప్పుడు తెలియుచున్నది. ఈ నదిని దాటుటకు జర్మను లెంతజనాన్ని యెంత ఆయుధసామగ్రిని నష్టపడినారో రష్యనులు లెక్కచూచుట రష్యనులకు పరిపాటియైయున్నది. ఆప్రకారంగానే వారు ఆవిషయమును పరిశీలించెదరు. నీపరునదివద్దకు జర్మనులు చేరి శివారములైనది. ఈ మూడువారములనుండియు నీపరునదిని దాటుటకు జర్మనులు విశ్వప్రయత్నములు చేయుచున్నారు. జర్మనుసేనలు నది దాటుటకు వచ్చినప్పుడు రష్యనువిమానాలు బాంబులువేయుచున్నవి. రష్యన్ ఫిరంగులు బారు చేయబడుచున్నవి. కాని జర్మనులుపీలైనంతనిరపాయంగా నదిని దాటుటకు వీలైన రేవులకొరకు వెతకుచున్నారు.

క్రెమెన్‌చగ్గుకు ఎగువగా నీపరునది ఒడ్డు చాలా నికటముగా నుండును. అచటి నదీతీరప్రాంతము చాలా చూడ సొంపుగానుండును. కాని క్రెమెనుచగ్గుకు దిగువగానున్న ప్రాంతం అంతరమ్యంగాఉండదు. క్రెమెనుచగ్గు పట్టణములో చాలా రమ్యమైన శిల్పనిర్మాణములు కలవు. ఇచట పిండిమరలు పొగాకు ఫ్యాక్టరీలు, ఇతర చిన్నయంత్రాలయములు కలవు. ఈ పట్టణమునకు చుట్టును అనేక పైరుబు పంటలు ఉండడంచేత ఇచట యీ ఫ్యాక్టరీలు వెలసినవి. ఈ పట్టణమును పట్టుకొనుటకు జర్మనులు చాలాదినములు పోరాడిరి. ఈ కాలవ్యవధిలో ఇచటనున్న యంత్రాలయములను రష్యనులు నాశనంచేసి పోగల్గిరి. కనుక, యీ పట్టణమును జర్మనులు ఆక్రమించినను అచట జర్మనులకు అక్కరకు వచ్చేది ఏమీన్నీలేదు. క్రెమెన్‌చగ్గు అనే పట్టణము ఒక రైలుమార్గంమీద ఉన్నది. ఇచటినుండి యీశాన్యంగా 65 మైళ్ళ దూరంలో ఉన్న పోల్టావాకు ఒక రైలుమార్గం పోవుచున్నది. అచటినుండి ఖార్కోవువరకు పోవును. రెండవ రైలు మార్గం బాక్‌మాక్ మీదుగా బ్రియాంస్కు వరకు పోవుచున్నది.

క్రెమెను చగ్గు ఆక్రమణవల్ల ఖార్కోవుకు ప్రమాదం

క్రెమెను చగ్గును జర్మను లాక్రమించుటవల్ల చెరింగోవునుండియు క్రెమెనుచగ్గు నుండి యు రెండు జర్మను సేనలు విస్తరించి కార్కోవు పట్టణమును రెండు వైపులనుండియు జర్మనులు నొక్కివేయగలరు. ఖార్కోవు పట్టణము చాలా అమూల్యమైనది. యంత్రాగారములు అనేకము యిచట కలవు.

లెనిన్‌గ్రాడు యుద్ధము

బర్లిను, సెప్టెంబర్ 15:—

జర్మను ప్రభుత్వ ప్రకటన:—

లెనిన్‌గ్రాడు నగరమును జర్మను సేనలు ముట్టడించుచునే యున్నవి. లెనిన్‌గ్రాడు వెలుపల ఆధునికపద్ధతులప్రకారము నిర్మింపబడిన దుర్గములవద్ద చాలా తీవ్రపోరాటము సాగుచున్నది. రష్యనుసేనలు పెద్దపెద్ద టాంకులతో ప్రతిఘటించుచున్నవి. కాని రష్యనుసేనలు భేదింపబడుచున్నవి.

కీవునగరమునకు అపాయము

లండన్, సెప్టెంబరు 15:—

యుద్ధవిమర్శకుడిట్లు వ్రాయుచున్నాడు: కీవునగరమునకు అపాయముకలుగ నున్నదని లండన్‌లోని అధికారులు తలంచుచున్నారు. కీవునగరమును రెండు వైపులనుండి కత్తెరలో నొక్కినట్లుగా నొక్కవలెనని ఖనికరలో జర్మనులు ప్రయత్నించేరి. కాని సాధ్యపడలేదు. తిరిగి మరొకమారు ప్రయత్నించుచున్నారు. ఇంతవరకును జర్మనులు పట్టుకొన్నపట్టణములు చిన్నచిన్నవే గాని పెద్దవికావు. ఆచిన్నపట్టణములను రక్షించుటకు తగినంత సైనిక బలము ఆ పట్టణములలో లేదు. అందువల్ల ఆ పట్టణములవద్ద పోరాడిన రష్యన్ సేనలు కత్తెర వ్యూహములలో చిక్కుపడకుండా తప్పించుకొనుటకై ఆపట్టణమును విడిచిపెట్టిపోయెను. కాని జర్మనులకు చాలా నష్టమును కలుగజేసి ఆ రష్యన్ సేనలు వెడలిపోవుచుండెను. ఈవిధంగా రష్యన్ సేనలు వీలైనప్పుడు పోరాటం విజృంభిస్తూ, వీలు తప్పినప్పుడు సంక్షేపిస్తూ సందర్భోచితంగా చేయుచున్నారు.

టాలిన్‌నగరంవద్దమాత్రము జర్మన్ ముట్టడి రష్యన్లు తప్పించుకొని శత్రువ్యూహమునుండి బయటకురాలేదు. ఒడెస్సావద్దకూడా బయటకురాలేదు. కారణమేమనగా ఒడెస్సాలోని రష్యన్ సేనలకు సముద్రమార్గమున సప్లయిలు వచ్చుటకు అవకాశం కలదు. ఎంతకాలమైనను ఆసప్లయిలు అవిచ్ఛిన్నంగ రావచ్చును. టాలినునగరం లోనికి కూడా సముద్రమార్గమున సప్లయలు వచ్చుటకు వీలు తప్పినప్పుడు రష్యనులు టాలినునగరమును విడిచిపోయిరి.

లెనిన్‌గ్రాడునగరము పైజెప్పినపట్టణముల వంటిదికాదు. రష్యనులు ప్రకటించుచున్న వార్తలనుబట్టి లెనిన్‌గ్రాడ్ నగరమును జర్మనులు నలువైపుల దిగ్బంధనము చేయలేదు. కాని నగరమువద్దయుద్ధంతీవ్రంగానేఉన్నది.

కీవునగరమునకు ప్రమాదావస్థ వచ్చినది. కాని కీవునగరమును రష్యనులు ఖాళీచేయదలచుకోలేదు. అచటి దుర్గములను ఆశ్రయించుకొని పోరాడదలంచుకొన్నారు. శీతకాలం రాబోవుచున్నది. జర్మనులకు అందువల్ల చాలా ప్రతిబంధకములు కలవు. జర్మనులు కొలదిదినములలోనే నిశ్చయమైన విజయమునే కొంతసాధింపదలచుకొన్నారు.

బ్రిటిషు విమానదళ సహాయము

లండను, సెప్టెంబరు 15:—

రష్యాకు బ్రిటిషు రాయలు ఎయిరు ఫోర్సు విమానాలు బ్రిటిషువైమానికుల సిబ్బందితోసహా పంపబడినవి. ఇవిగాక రష్యను వైమానికులచేతనే నడిపించబడుటకు కొన్ని విమానములు ఇంగ్లండునుండి పంపబడెను. ఇవిరష్యను విమానబలముతో కలిసి లెనిన్‌గ్రాడు, కీవు, ఒడెసా, మాస్కో నగరములను రక్షించుచున్నవి.

రష్యాలో శీతాకాలము సమీపించుచున్నవి. లెనిన్‌గ్రాడును, కీవును, పట్టుకొనుటకు జర్మనుసేనలు ప్రబలప్రయత్నము చేయుచున్నవి.

ఈ రెండు నగరాలకు ప్రమాదావస్థగానే ఉన్నది. కాని ఇవి శత్రువుల వశమగుటకు సిద్ధముగానున్నవనుట అసత్యము – లెనిన్‌గ్రాడు నగరమును జర్మనుసేనలు దిగ్బంధనము మాత్రము చేయుటకు అంతకంతకు ఎక్కువగా ప్రయత్నించుచున్నవి.

ఫిన్లండుకు యుద్ధం చేయడం ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే చేయునని ఫిన్లండు మంత్రియగు టాన్నరుగారు ప్రకటించిరి. కరీలియను భూసంధివద్ద చేర్పబడిన ఫిన్లండుసేనలను మార్షలు మానర్హీంగారు అచటి నుండి తొలగించిరి. కరీలియను భూసంధి లెనిన్‌గ్రాడుకు ఉత్తరంగా లడోగా సరస్సువద్దనున్నది. కనుక లెనిన్‌గ్రాడును ముట్టడించుచున్న జర్మనులకు ఫిన్లండుసేనలు తోడ్పడదలంచుకోలేదని అర్థమగుచున్నది.

మాస్కోపై జర్మను విమానదాడి

లండను, సెప్టెంబరు 15:—

జర్మను విమానములు మాస్కోపై దాడి వెడలుటకు నిన్నరాత్రివచ్చెను. కాని నగరం మీదకు రాకుండానే తిరిమివేయబడెను.

మాస్కోపై జర్మనులువేసిన బాంబులవల్ల కలిగిన నష్టం అత్యల్పముగా నుండుటవింతగా నున్నదని నేడు మాస్కావాయిగారు మాస్కోరేడియోలో చెప్పిరి. మాస్కోనగర రక్షణలు మరింత బలవత్తరమగుచున్నవి.

మాస్కోనగరమును ఎంత త్యాగమైనా చేసి రక్షించవలెననే పట్టుదల యీనగరములోని ప్రజలయందు ఎక్కువగానున్నది. కొన్నికొన్ని యిండ్లకుకలిపి ఒక్కొక్క రక్షణాధికారి ఏర్పడియున్నాడు. విమానదాడికంతకూయాగానే యిండ్లలోఉండే వృద్ధస్త్రీయులందరు రక్షణపటాలముగా హాజరు కావాలి. విమానదాడి సమయములందు ప్రజలు చేయవలసిన పనులనుగూర్చి యీ పత్రిక అనేక విషయములను బోధించుచున్నది.

రుమేనియను పటాలము ధ్వంసం చేయబడుట

మాస్కో, సెప్టెంబర్ 15:—

రష్యన్ విమానములు ఒడెస్సామీదకు పోవుటకై గలాజుమీదకూడా బాంబులు వేసెను. జర్మన్ విమానాలతో రష్యన్‌విమానాలు పోరాడెను. రుమేనియన్ కాల్బల మొకటి నాశనముచేయబడెను.

ఉత్తరమున బాల్టిక్ సముద్రంలో ఓసెలుదీవిలో జర్మన్‌సేనలను దింపవలెనని సెప్టెంబరు 13 తేదిని జర్మనులు ప్రయత్నించిరి. కాని, రష్యన్‌యుద్ధనావలు, విమానదళము, కోస్తాలోని రష్యనుఫిరంగులు కలిసి అక్కడ దిగుచుండిన జర్మను సేనలను నాశనముచేసెను.

6 జర్మనునావలు ముంచబడెను

4 జర్మను రవాణా నావలున్ను, ఒక జర్మను డెస్ట్రాయరు నావయున్ను ముంచివేయబడెను. రెండు రవాణానావలకు పెక్కు జర్మనుడెస్ట్రాయరులకు బాగా నష్టము కలిగెను.

జర్మను విమానసష్టం

15 జర్మను విమానాలు పడగొట్టబడెను. రష్యను విమానాలు 10 మాత్రమే నష్టమైనవి.

కాన్‌స్టాంజారేవుపై రష్యను బాంబులు

నల్లసముద్రంలో కాన్‌స్టాంజారేవుపై రష్యను విమానాలు బాంబులువేసెను.

ఒడెస్సాయుద్ధం

గలాజు మీదను నులీనామీదను రష్యను విమానాలు బాంబులువేసెను.

గత శనివారము నాడు, ఆదివారము నాడు జర్మను సేనలు, రుమేనియను సేనలు ఒడెస్సామీదకు రావలెనని ప్రయత్నించెను.

ఒక జర్మనుయుద్ధనావ ఒక జర్మను రవాణా నావ ముంచబడెను

మాస్కో, సెప్టెంబరు 16:—

రష్యను ప్రకటన:-8 వేలటన్నుల జర్మను నావ యొకటి బాల్టిక్కు సముద్రము పెసామో రేవుకు పోవుచున్నట్లుగా రష్యను పహరావిమానముల మూలమున వార్త తెలిసెను. ఆ జర్మను నావపంట ఒక జర్మనుయుద్ధనావ కలదు. వెంటనే రష్యను టార్పెడో బోట్లు వెళ్లి ఆ జర్మనుయుద్ధనావను, ఆ జర్మను రవాణానావను ముంచివేసెను.

టొబ్రూకు ప్రాంతమున చురుకైన పోరాటము

శత్రుటాంకులు, సైనికులు నష్టమైరి

సరిహద్దు ప్రాంతమున శత్రువాహినుల నడక

కెయిరో, సెప్టెంబరు 15:—

టొబ్రూకు ప్రాంతమున చురుకైన పోరాటం జరిగిన సంగతి ఇవాళటి మధ్యప్రాచ్య ప్రకటన తెలిపెను:—

"శనివారం రాత్రి టొబ్రూకునుండి మన గస్తీదళములు మన రక్షణల తూర్పు ప్రాంతమున ఎదురుగానున్న శత్రుస్థానముల పై తీవ్రముగా దాడులు జరిపినవి. ఒక బలిష్టమైన స్థానమున ఒక ఇటాలియను సైనికోద్యోగి, ముగ్గురు సైనికులు పట్టుకొనబడిరి.

మరిరెండుచోట్ల ఉభయపక్షములకు ముఖాముఖి యుద్ధం జరిగినది. శత్రుసైనికులు 20 మంది మరణించి నేలమీదపడిరి. ఇద్దరు ఖైదీలుగా చిక్కిరి. పైగా, ఒకపెద్ద ఫిరంగి, ఒకవిమానఘ్న శతఘ్ని నాశనమొనర్పబడినవి. ఇందుకు ప్రతిక్రియగా బలిష్టమైన శత్రుదళమొకటి కొన్నిటాంకులసహాయంతో కేవలం సంఖ్యాబలముతో 6 మంది యండిన మన శ్రవణ స్థానము నొకదానిని తుడిచివేసెను. ఈచర్యలో పాల్గొన్న మూడు జర్మనుటాంకులను తర్వాత ఎదిరించి బ్రిటిషుటాంకులు పట్టుకొన్నవి. శతఘ్నులు ప్రయోగించి తర్వాత శత్రుదళము చెదరగొట్టబడెను.

సరిహద్దుప్రాంతమున రెండు శత్రువాహినులు కవచితయుద్ధశకటములతో బయలుదేరి, సరిహద్దుదాటి కొన్నిమైళ్లదూరం చొచ్చుకొని వచ్చినవి. విమానములు బాగా రక్షించుచుండగా మన యంత్రదళముయొక్క ముందరిజట్లు ఈ వాహినులను ఎదిరించి, వాటికి అపారనష్టము, జననష్టము కలిగించినవి. ఒక జర్మను మధ్యరకంటాంకు అందులోని జనంతో సహా పట్టుకొనబడెను. రెండుశత్రువాహినులు బ్రిటిషుసేనలు తరుమగా తమ తొలిస్థానములకు పూర్తిగా ఉపసంహరించుకొనెను".

ఇక్వడారువద్ద శత్రునావ

పెనామాకాలవ ప్రాంతమున తిరుగుచున్నది

అనేక నావలను బలిగొనుచుండుట

లండను, సెప్టెంబరు 15:—

పెనామాకాలవ ప్రాంతమున ఈక్వడారు దగ్గర ఆక్సిసు దోపిడినావ ఒకటి తిరుగుచున్నదను వార్తలను యూనైటెడు స్టేట్సు ప్రభుత్వమువారు పరిశోధించుచున్నారు. ఈ వార్తలు అనధికారంగా వచ్చినవి. ఆనావను ప్రత్యక్షంగా చూచినట్లు వార్తలలోలేదు. అది జలాంతర్గామియో, చిన్న యుద్ధనావయో, లేక సాయుధ వర్తకనావయో స్పష్టముగా తెలియలేదు.

నావలనుముంచుట

న్యూయార్కు, సెప్టెంబరు 15:—

ఈక్వడారుకు పడమట విషువత్రాంతమునగల పగోసులంకల సమీపంగా వర్తక నావలనుముంచే ఆక్సిసుదోపిడినావ తిరుగుచున్నదని న్యూయార్కు టైమ్సు పత్రిక యొక్క బల్బోవావిలేఖరి తెలుపుచున్నాడు. ఆ దోపిడినావ పెనామాకాలవ ద్వారా మార్గములందు పనిచేయుచున్నది. అది దబ్బతీసిన నావలనుండి వార్తలు అందుకొన్నట్లు బల్బోవాకువచ్చిన అనేకనావలు తెలిపినవి. ఈ నావలపేర్లు తెలుపబడలేదు, కాని డచ్చి తూర్పు ఇండీసు నుండి, న్యూజిలాండునుండి కొన్ని నావలు రావలసిన సమయము మించిపోయినది. అందులో డచ్చి మోటారు నావ "కోటనోపన్" గలపగోసులంకల దగ్గర ముంచబడినదని వార్త వచ్చినది. ఈ లంకలను ఈక్వడారు సరిగా రక్షించుటలేదు. గాన దోపిడినావ ఆ లంకలను స్థావరము జేసుకొని పనిచేయుచుండవచ్చునని అనుకొంటున్నారు.

బల్జేరియనునావ నల్లసముద్రంలో మునిగెను

నావికులందరు రక్షింపబడిరి

రోము, సెప్టెంబరు 16:—

4 వేలటన్నుల బల్జేరియను నావ "స్కిప్కా" నల్లసముద్రములో మందుగనిని తాకి మునిగిపోయెను. నావికులందరు రక్షింపబడిరి. అని సోఫియానుండి వార్త వచ్చినది.

బ్రిటనుకు సప్లయిల నాటంక పరచుచో

బ్రిటిషు అమెరికా

సం॥ రా॥ నౌకాదళములు కలసి ఎదిరించును

అమెరికా సం॥ రా॥ నౌకాదళ శాఖామాత్యుని సుస్పష్టమగు ప్రకటన

రూజ్వెల్టుగారు తెలిపినరీతిగా యుద్ధనావల కుత్తరు వొసగబడెను

నౌకాదళమున కుత్తరువులు

వాషింగ్టను, సెప్టెంబరు 15:—

రూజ్వెల్టుగారి ప్రసంగములో తెలిపిన రీతిగా చర్యనైకొనబడినది. "అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి ఆరుపుకవులు సప్లయిలను కొనిపోవు బ్రిటనుమొదలగు దేశముల నావలకు ఐస్లాండువరకు అమెరికా సంయుక్తరాష్ట్ర యుద్ధనావలు రేపటినుండి రక్షణయొసగును. శత్రు జలాంతర్గాములు గాని, ఇతర యుద్ధనావలుగాని కనుపించిన వెంటనే వాటిని వశపరచుకొనవలెను, లేదా నాశనము చేయవలెను అను ఉత్తరువుగూడ అమలు జరుగుచున్నది.

అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి బ్రిటనుకు సరకులు కొనిపోవు నావలను ముంచివేయుటకు ప్రతిజ్ఞపూని అట్లాంటికు సముద్రములో యుద్ధము సాగించుచున్న జర్మనీకి జవాబు ఈఉత్తరువులే" అని అమెరికా సం॥ రా॥ నౌకాదళశాఖామాత్యులను నాక్స్‌గారు ప్రసంగించిరి. ఇంకను ఇట్లు చెప్పిరి.—

జర్మనీ నెగ్గలేకపోయెను

"ఐసులాండును మేమాక్రమించినప్పటి నుండి అట్లాంటికు యుద్ధములో జర్మనీ అపజయం మందుచుండెను. బ్రిటనుకు సరకులు కొనిపోవు నావలను ఎక్కువగా ముంచగలుగలేదు.

అమెరికా సం॥ రా॥ వైఖరి

ఈ నావలు బ్రిటను చేరకుండ అడ్డుపెట్టినచో బ్రిటనును జర్మనీ ఓడించుట అసంభవము. బ్రిటను చేరకుండ అడ్డుపెట్టుచో బ్రిటిషు నౌకాదళము తోపాటు అమెరికా సం॥ రా॥ నౌకాదళము గూడ కలసి ఎదిరించును. జర్మనీ అట్లాంటికులో తన ప్రయత్నమును విరమింపదలచుచున్నట్లు లేదు.

ఐసులాండుకు టపా కొనిపోవుచున్న గ్రీరు అను మనదేశపు డిస్ట్రాయరు పై జర్మను జలాంతర్గామి ముందట ప్రేల్చెనని మన నౌకాదళశాఖవారు చెప్పినమాటను మనదేశములో అలు చేయలేదు.

సంఖ్యాతులను అమెరికా ఫస్టుసంఘమువారు నమ్మక, మన డిస్ట్రాయరే మొదట ప్రేల్చెనని జర్మనులు తెలిపినవృత్తాంతమే ఎక్కువ విశ్వసనీయమని ప్రచారముచేయుట విచారకరము. స్త్రీలను బాలురను వృద్ధులను హత్యచేయుటకు జంకని హిట్లరుమాట సత్యమని బహిరంగముగా చెప్పువారు మనదేశములో కొందరున్నారన్న సంగతిని మనప్రజలు గుర్తెరుగవలెను. జర్మనుజలాంతర్గామి ప్రయోగించినటార్పెడో, దెబ్బను నేర్పుగా తప్పించుకొని మన డిస్ట్రాయరు గ్రీరు జలాంతర్గామిపై మందుగుండ్లు తరువాత ప్రేల్చెను."

రేపటినుండి అమెరికా సం॥ రా॥ యుద్ధనావలు సప్లయిలు కొనిపోవు అన్ని దేశముల నావలకు రక్షణ యొసగునని చెప్పిరేగాని నాక్స్‌గారు ఆ రక్షణ ఏ రీతిగానుండును, ఆ నావలతో యుద్ధనావలు కూడాపోవునా లేక రక్షణఇచ్చుటకు ఇతరమార్గ మేదైన అవలంబింపబడునా అను సంగతిని స్పష్టము చేయలేదు.

అరువుకవులు సప్లయిలు-

రూజువెల్టు వివరణము

బ్రిటనుకొరకు నౌకాశ్రయముల నిర్మాణము

నూరుకోట్ల డాలర్ల బాంబరువిమానములు తయారగుచున్నవి

సప్లైపంపుట స్వరక్షణార్థమేగాని అచ్చంగా ఆ దేశములపై దయచేతగాదు

వాషింగటను, సెప్టెంబరు 15:—

"అమెరికాసంయుక్తరాష్ట్రములు, ఆక్సిసురాజ్యముల నెదిరించు దేశములకు, సప్లయిలుపంపి బలపరచుట స్వరక్షణార్థమేగాని దయాగుణముచేత గాని ధర్మగుణముచేత గాని కాదు." అని రూజ్వెల్టుగారు ఇంతవరకు అరువుకవులు చట్టము అమలు జరిగినవిధమును గురించి కాంగ్రెసుకు పంపినసందేశములో తెలిపిరి.

"బ్రిటనుకొరకు నౌకాశ్రయములు విమానాశ్రయములు నిర్మించుటకును, వేలకొలది మంది బ్రిటిషువారికి అమెరికా సం॥ రా॥లో వైమానికశిక్షణ యిచ్చుటకును, బ్రిటిషు యుద్ధనావలకు మరమ్మతులు చేయుటకును, బ్రిటిషు సప్లయినావలను సాయుధ మొనరించుటకును, సప్లయిలు మోసికొనిపోవుటకు అమెరికా సంయుక్తరాష్ట్రముల నావలు బ్రిటనున కొసగుటకును అరువుకవులు చట్టము ననుసరించి మొత్తములు వెచ్చింపబడినవి. వైనాను అమెరికారాజ్యములను బలపరచుటకుగూడ పెద్ద మొత్తములు వినియోగింపబడినవి". అని వారు వివరించిరి.

వాషింగ్టను, సెప్టెంబరు 15:—

అరువుకవులు చట్టప్రకారము తానుచెసుక కోరియుండిన 7 నూర్లకోట్ల మొత్తము ఏకీతిగా వ్యయ మగుచున్నదో రూజ్వెల్టుగారు కాంగ్రెసుసభలకు పంపిన సందేశములో ఇట్లు వివరించిరి:—

బ్రిటనుకు సహాయం

"ఈ చట్టము ప్రకారము మనదేశమున తయారైన ఆయుధములు మొదలైన సరకులను అరువుకవులు పద్ధతిపై సప్లయిచేసితిమి. (అరువు కవులు పద్ధతియనగా డబ్బు ఇప్పుడు చెల్లించ నక్కరలేదు.) ఈ సప్లయిలను మోసికొనిపోవుటకు మనదేశములో తయారైన నావలను ఆదేశమునకు అరువుకవులు పద్ధతిమీదనే ఇచ్చిచేసితిమి.

ఆదేశమునకు సంబంధించిన నావలకు మందుగనులవల్లను విమానములవల్లను జలాంతర్గాములవల్లను యుద్ధనావలవల్లను అపాయము కలుగకుండ ఆ నావలకు ఫిరంగులు మొదలగు వాటిని అమర్చితిమి.

ఇట్టి సప్లయి ఈ నావలకు రక్షణ యిచ్చుచున్న బ్రిటిషు యుద్ధనావలకు మనదేశపు రేవులలో మరమ్మతులు చేసితిమి. మలయా, ఇలస్ట్రియస్ అను బ్రిటిషు యుద్ధనావలకు చేసిన మరమ్మతు లిందుకు ఉదాహరణము మరమ్మతులు ఫలితంగా వెంటనే ఈ యుద్ధనావలు సప్లయినావల రక్షణకు మరల ఉపక్రమింప గలుగుచుండెను.

యుద్ధమునకు సంబంధించిన అనేకరహస్య విషయములను బ్రిటనుకు తెలియజేసితిమి.

వేలకొలదిమంది బ్రిటిషువారికి వైమానిక శిక్షణ యిచ్చి వైమానికులుగా తయారుచేసితిమి.

ఇంతవరకు చేసిన ఈ విధములైన సహాయమికముందును చేయుచుందుము.

బ్రిటనుకొరకు నౌకాశ్రయములను విమానాశ్రయములను నిర్మించితిమి.

అరువుకవుల పద్ధతులపైనను అంతకుముందు క్రయమూల్యమిచ్చికొను పద్ధతిపైనను బ్రిటనుకు బ్రిటిషు సామ్రాజ్యమునకు పంపబడిన సప్లయిలవిలువ 440 కోట్లడాలర్లు.

చైనాకుచేసిన సహాయము

బ్రిటనుకుచేసినటువంటి పైవిధముల సహాయమునే చైనాకును ఇతరప్రజాస్వామిక దేశములకును చేయుచున్నాము. చైనాకు అరువుకవులు పద్ధతులపై సహాయముచేయుటకు కొప్పకార్యక్రమము తయారగుచున్నది.

చైనాకు అనేక మోటారు ట్రక్కులను, నావలను, సరకులను కొనిపోయిచేర్చుటకుగాను చైనాకు సప్లయిచేసితిమి. బర్మారోడు మరమ్మతు కవసరమగు సామగ్రిని పంపితిమి. బర్మా చైనాలను యూనాను మీదుగా ఒక రైలు మార్గము ద్వారా కలుపు ప్రయత్నమునకు చేయూత యొసగితిమి. గత మూడు మాసములలో చైనా కొన్ని సప్లయిలవసరమని తెలియజేసెను. వాటిలో పోరాట విమానములు చాలా ముఖ్యము, వాటిని తయారుచేసి పంపెదము.

ఇతర దేశములకు సహాయము

స్వతంత్ర పోలాండు సైన్యమునకు మందుగుండ్లు సామగ్రి ఫిరంగులు బట్టలు, వారి నావలకు ఆయుధములు, స్వతంత్ర గ్రీకు సైన్యమునకు నవీనాయుధ పరికరములు, స్వతంత్ర యుగోస్లోవియను సైన్యమునకువలసిన ఆయుధపరికరములును వారినావలకు వలసిన ఆయుధములు-స్వతంత్ర నార్వే సైన్యమునకు మందుగనలను నిరుపయోగ మొనరించు గొట్టములు న, శత్రు జలాంతర్గాములను విమానములు చేయుటకుపనికి వచ్చు ఫిరంగులు, వర్తక నావలకు కావలసిన ఆయుధములు, వారి నావలకు మరమ్మతులు స్వతంత్ర బెల్జియన్ సైన్యమునకు మరఫిరంగులు విమానములు, చికిత్సాదికములకు వలయు మందులు, స్వతంత్ర హాలెండు సైన్యమునకు ఫిరంగులు మందుగుండ్లు విమానములు టాంకులు యుద్ధనావలు, హాలెండు వలస రాజ్య మగుసెచ్ ఈస్టిండీసునకువలసినసాధారణ వర్తక సరకులు— అరువుకవులు పద్ధతులపై ఈ సౌకర్యములు కలుగజేసితిమి.

బ్రిటనుతోకలసి అరువు కవులు చట్టము ప్రకారం సహాయము పొందిన దేశములు13.

మధ్య ప్రాచ్యమునకు విమానములు

అమెరికాసంయుక్తరాష్ట్రములనుండిమధ్య ప్రాచ్యమునకు విమానములును, విమాననుల మీద యుద్ధసామగ్రియు పోయిచేరెను.

అమెరికా రాజ్యములకు సహాయము

ఐసులాండును బలపరచుటకు

అరువుకవులు చట్టమునను సరించి సామగ్రి అరువుగాను కవులుగాను పొందుచున్న దేశములలో అమెరికాఖండములోని రాజ్యములు గూడ గలవు. కేంద్రదక్షిణఅమెరికాలలోని రాజ్యములు మాతో కలసి అమెరికాఖండ రక్షణ కుద్యుక్తమగుచున్నవి. అమెరికాఖండరక్షణకుగాను మేము ఆక్రమించిన ఐసులాండులో రక్షణసన్నాహములను బలపరుచుటకుగాను ఈ రాజ్యములకు అరువు ఇచ్చితిమి.

రష్యా

అరువుకవులుచట్టమును రష్యాకువర్తింపజేయలేదు. రష్యా తాను కొను సరకులను వెంటనే డబ్బుచెల్లించి కొనుచున్నది. కాని రష్యా జర్మనీని ప్రతిఘటించుచున్న

తాటస్థ్యచట్టసవరణ

రూజ్వెల్టుగారు సంప్రతింపులు జరుపుచున్నారు

ప్రతినిధి సభాధ్యక్షుడు వెల్లడిచేయుట

వాషింగ్టను, సెప్టెంబరు 15:—

కాంగ్రెసు ప్రతినిధులసభ కధ్యక్షులగు రేబర్న్‌గారు ఇట్లు చెప్పిరి:—

"తాటస్థ్యమును సవరించు విషయమై రూజ్వెల్టుగారు కాంగ్రెసు సభ్యప్రముఖులతో నేడు (సోమవారము) సంప్రదింపులు జరిపిరి. ఇంకను ఎట్టి నిర్ణయమునకురాలేదు."

యుద్ధము చేయుచున్న దేశములనుపోవు సరకుల నావలను సాయుధమొనరింపగూడదని తాటస్థ్యచట్టములో గలదు. ఆ చట్టము నిప్పుడు సవరింపదలచుట ఆ అడ్డును తొలగించుటకేయైయుండును.

అద్భుతమగు విధము జర్మనీ కార్యక్రమమును తారుమారుచేసినది. జర్మను సైన్యము లజేయమను భ్రమను తొలగించినది. జర్మనీ నెదిరించుచున్న దేశము లన్నిటికి ధైర్యము సమకూర్చినది.

సప్లయిలు పంపుట స్వరక్షణకే

అరువుగాను కవులు పద్ధతిమీదను ప్రజాస్వామిక దేశములకు సప్లయిలు పంపుట కేవలము వాటిపై గల దయావిశేషము చేతగాదు. దానగుణము చేతకాదు. ఆక్సిసు రాజ్యముల విజృంభణము ఒక దేశమైన తర్వాత

(6 వ పేజి చూడుడు)

ఈ రోజు నీ పండ్లకు మేక్‌లీన్స్ టూత్ పేస్టు వాడితివా ?

ఔను, వాడితిని.

ముత్యాలవలె మెరుస్తూ ఉండే పళ్లూ, ఆరోగ్యవంతమైన చిగుళ్లు, శుభ్రమైన నోరు కావాలంటే మేక్‌లీన్స్ టూత్ పేస్టు వాడండి. పండ్లమీద మరకలు పోగొట్టి, పండ్లకు మెరుగు నిచ్చును. మితవ్యయకర మైనది.

కెమిస్టుల వద్ద స్టోర్లలో దొరకును.

No 45.

FREE
FRENCH ART PICTURES.
Taken from real lives of young girls in very charming poses. Samples against Ac. 6 postage stamps with catalogue Free.
D. G. SUPPLY Co.,
Dealers in Photo Goods,
Post Box 421, Lahore.

"అఖిలాంధ్రమహాసభ"

ఆంధ్రోద్యమ నిజస్వరూప వివరణ

శ్రీ వింజమూరి అనంతాచార్యులు

(అడ్వొకేటు - గుంటూరు)

రాబోవు అక్టోబరునెల 18, 19 తేదీలలో విశాఖపట్టణమందు ఆంధ్రసభలు జరుగనున్న సంగతి తమ పత్రికాముఖమున ద్వారా ఎల్లరకును తెలిసిన సంగతే. ఆంధ్రమహాసభతో పాటు ఆంధ్రరాష్ట్రేతరసభ గూడ జరుపబడునని ఈనెల 13 వ తేదీ ఆంధ్రపత్రికలో ఆర్గనైజరు బి. సదానందమూర్తి గారు వ్రాయుచున్నారు.

27 సంవత్సరములు నుంచి ఆంధ్రసభలు జరుగుచున్నవి. ప్రతిసభకు వేలకు వేలు ఆంధ్ర ప్రతినిధులు హాజరగుచున్నారు. ఉచితముగనే భోజనసదుపాయములు జరుగుచున్నవి. ఇంతవరకును కించిత్తైనను ఫలార్థి జరుగలేదనుట కొంచెము అతిశయోక్తిఅయినప్పటికి సత్యమునకు దూరము కాజాలదు.

ఆంధ్రోద్యమమునకు ఫలము చేకూరక విఘ్నములు వచ్చుటకు కారణము ప్రథమము నుంచిన్ని ఆంధ్రోద్యమము సరియైన ఆదర్శములతో గాని, ఉత్సాహముతో గాని జరుపబడలేదనిన పాఠకమహాశయులు నన్నుమన్నింతురుగాక. 27 సం॥ల క్రిందట ప్రథమాంధ్రమహాసభ బాపట్లలో జరిగినప్పుడు మద్రాసు రాజధానిలో వున్న, తెనుగు జిల్లాలన్నియు ప్రత్యేకాంధ్రరాష్ట్రముగా ఏర్పడుటకు గాను వుద్దేశింపబడినది. కాని ఆంధ్ర దేశమనగా ఒక్క మద్రాసురాజధానిలో వున్న తెనుగుజిల్లాలు మాత్రమే కావనియు, నైజాము ఇలాకాలోనున్ను మైసూరు రాజ్యములో వున్న తెలుగుగడ్డ గూడ ఆంధ్రదేశాంతర్భాగమనిన్ని ఈగడ్డలన్నియు రాజకీయముగాను, సాంఘికముగాను, సైజ్ఞానికముగాను ఒక్క ప్రథమున నడుచుచున్నప్పుడే ఆంధ్రోద్యమమునకు ఫలితముచేకూరునని ఆంధ్రసభలు గ్రహించలేదు. ఆంధ్రులు విడివిడిరాజ్యములలో వున్నంతమాత్రమున ఐకమత్యము కోల్పోకూడదు. ప్రస్తుతము అసాధ్యముగా కన్పడుచున్న చెన్నరాజధాని ఆంధ్రరాష్ట్ర సమస్యను కొన్నాళ్లవరకు కట్టిపెట్టి సర్వతోముఖమైన అఖిలాంధ్రోద్యమము అను మహోద్యమమును సాంఘిక సైజ్ఞానిక జాతిరీత్యా స్థాపించి దానికి అందరు ఆంధ్రులందరును వాటుపడవలెను.

నైజాంరాజ్యములో ఆంధ్రులు ఎట్టి దుస్థితిలో వున్నారో అందరును ఎరిగిన సంగతే. ప్రాథమికపాఠశాలలలో చదువు ఉర్దూభాషలోనే నేర్చుకోవలెనన్న చట్టముచేత తెలుగుభాష అడుగంటునట్లు కనబడుచున్నది. వారియొక్క దుర్దశవిషయములో "బ్రిటిషు ఆంధ్రులు" ఏమిచేసినారు?—నిజము ఆలోచించిన, ఆంధ్రరాష్ట్రమనగా చెన్నరాజధానిలోవున్న జిల్లాలు మాత్రము గావు. నైజాము ఇలాకాలోను, మైసూరురాజ్యములోను, చెన్నరాజధానిలోను వున్న తెనుగు మాట్లాడువారి గడ్డయంతయు చేరి ఆంధ్రరాష్ట్రము లేక ఆంధ్రమహారాష్ట్రముగా ఏర్పడుచున్నది. అదియే ఆంధ్రప్రజారాష్ట్రము, నిజమైన ఆంధ్రరాష్ట్రము. అట్టి ప్రజారాష్ట్రము సఫలీకృతమై ఆంధ్రులందరు ఐకమత్యము గల్గినప్పుడు మనము ఏమనుకొన్నను అది జయము గాంచును.

మహారాష్ట్రులు ప్రత్యేక మహారాష్ట్రమును ఎందుకు కోరటము లేదు? కారణము హిందూమతమందు వారిది ప్రజారాష్ట్రము. కొంత భాగము బొంబాయి రాజధానిలోను, కొంత సి. పి. లోను, కొంత నైజాం ప్రభుత్వములోను వున్నప్పటికిని వారియైకమత్యము కోల్పోలేదు. వారిరాజ్యములు గుజరాతుదేశమైన బరోడాలోను, హిందుదేశమైన గ్వాలియరు ఇండోరులలో గూడ వ్యాపించినవి. మహారాష్ట్రప్రజలు రాజులు యావద్భారత హిందూధర్మము కొఱకున్ను, రాజ్యముకొఱకున్ను పాటుపడిన మహోన్నతాదర్శములు గలవారు. వారు తాత్కాలికముగ వివిధరాజధానులలోను, ప్రభుత్వములలోను వున్నంతమాత్రమున ఎవరికి వారు రాష్ట్రమును కోరటములేదు. అట్లు కోరుట గూడ ఆజాతికి క్షేమకరముగాదు. గుజరాతుదేశము దీనదేశము. ఏ కొద్దిమందో అహమదాబాదులో కోటీశ్వర్లు వున్నంతమాత్రమున గుజరాతుదేశము భాగ్యవంతమైన దేశము కాజాలదు. ప్రత్యేకరాష్ట్రమువలన వారికే చిక్కులు సంభవించును. అందుచేతనే గుజరాతుప్రజలు ఇతర రాష్ట్రములకును దేశములకును వెళ్లి వ్యాపారము వల్ల జీవనము చేసెదరు.

ఆంధ్రదేశము వ్యవసాయమే ముఖ్యమైన వృత్తి గల దేశము. ప్రజలు సామాన్యముగా ఇంటిపట్టున వుండివున్న భూమితో కాలక్షేపముచేసెదరు. దేశము చౌలామట్టుకు సారవంతమైన దేశము. ఆంధ్రరాష్ట్రమువలన ఆంధ్రప్రజలకు లాభమేగాని నష్టము గలుగనేరదు. కాని వుద్యోగములకొఱకును, డబ్బు సౌకర్యములకొఱకును అరవవారితో పోటీపడి రాష్ట్రమును కోరుకొనుట ఆంధ్రప్రజల అత్యగౌరవమునకు నష్టమే కాకుండా అట్టి వుద్యమము సరియైన ఆదర్శముతో లేనందువలన జయముపొందుట కష్టము. అట్టి వుద్యమమువలన మనలో మనకు అపనమ్మకములుగల్గి హాస్యాస్పదములగును. ఎన్ని సభలు చేసినను ఎంత మొరపెట్టుకొనినను ఎక్కడఆరంభించినామో అక్కడనే వుందుము.

ప్రస్తుతము ఆంధ్రమహోద్యమము కొనసాగవలెనన్న మనము చేయవలసిన పనిని ఈదిగువ సూచించుచున్నాను.

1. 27 వ ఆంధ్రమహాసభ రాష్ట్రేతరాంధ్రసభ' మొదలను సభలురద్దుకాబడి 'ప్రథమ అఖిలాంధ్రమహాసభ'గా ఒక్క సభయే సమావేశము కావలెను.

2. అట్టిసభకు యావదాంధ్ర దేశమునుండి అనగా నైజాము ఇలాకా, మైసురు, సి. సి. మొదలగు గడ్డలనుంచికూడ ప్రతినిధులు సమావేశము కావలెను.

(3) సకలాంధ్ర వైజ్ఞానిక సాంఘిక రాజకీయాభ్యుదయముకొరకు "అఖిలాంధ్ర మిషను" అను నొక సంఘమును స్థాపించవలెను.

(4) అట్టి మిషను యొక్క ఉపశాఖలు తెనుగుదేశమంతటా వ్యాప్తిఅయి ముఖ్యముగ ఆంధ్రులలో విద్యావ్యాప్తి వాణిజ్యవ్యాప్తికై పాటుపడవలెను.

(5) ఆంధ్రులనగా ఇత్తరరాష్ట్రములో తాత్కాలికముగా గొప్ప వుద్యోగములో వున్నవారనే భ్రమను వదలివేసి ఆంధ్రజీవపట్లు అయిన వ్యవసాయదారులు, ఎరుకలు ఏనారులు, లంబాడీలు మొదలుసవారున్ను హరిజనులున్ను అని గుర్తించవలెను. పైన వుదహరించిన మిషను అతిముఖ్యముగా వారి సర్వతోముఖ అభ్యుదయమునకు పాటుపడవలెను. వారికి విద్యావ్యాప్తి యందు వైద్యసహాయమందు తోడ్పడవలెను.

(6) సదరు అఖిలాంధ్రమిషనువారి పనికి ఆయా ప్రభుత్వములనుండి అంతరాయములు గల్గిన యెడల ధైర్యముతో ఎదుర్కొని అట్టి సమస్యలను పరిష్కరించుకోవలెను.

(7) పశ్చిమాంధ్రులు కోస్తాఆంధ్రులు నైజాము ఆంధ్రులు మైసూరుఆంధ్రులు మొదలగు విభేదములన్ని సాధ్యమైనంతవరకు నశింపు చేసికోవలెను.

(8) అఖిలాంధ్రమిషనుయొక్క ఉపశాఖలు ఆంధ్రులుఎక్కువగా నివసిస్తూవున్న రంగూను బొంబాయి దక్షిణదేశములలో స్థాపించవచ్చును.

(9) అఖిలాంధ్రమహాసభయొక్క కేంద్రస్థానము తెనుగుదేశమున కంతటికిని కేంద్రముగావున్నప్రదేశములో స్థాపించవలెను. అదియె ఆంధ్ర రాజధాని ముఖ్యపట్టణము.

(10) తగినంత నిధిని వసూలుచేసి వేతనములపై ప్రచారకులను నియమించి కనీసము 50 సంవత్సరములు పరిమితిపెట్టుకొని "ఆంధ్రప్రజలందరునుగూడ ఒకేరాష్ట్రము" అనే ఆదర్శముతో మనము పనిచేసిన తరువాత మనకు కావలసినవన్నియు వాటియంతట అవియే సమకూడును.

వింజమూరి అనంతాచార్యులు.

ఆంధ్ర మహాసభ

సర్ విజియారామరాజకుమార్ పేరు సిఫారుసుచేయబడుట

విశాఖపట్నం, సెప్టెంబరు 15:—

రాబోవు ఆంధ్ర మహాసభ అధ్యక్షునిగా దేశభక్తుడైన రాజకుమారుడగు విజయనగరం మహారాజ కుమార్ సర్ విజియారామారావుగారిని ఎన్నుకోవలసిందిగా ఆంధ్ర యువజనసంఘం సిఫారుసు జేస్తున్నది. (స్వ. వి.)

హిందూవిశ్వవిద్యాలయానికి ధనసహాయం

సర్ రాధాకృష్ణన్‌గారి విన్నపంవల్ల రూ 2½ లక్షలు లభించెను

బెనారెసు, సెప్టెంబరు 15:—

బెనారెసు హిందూ విశ్వవిద్యాలయానికి ధనసహాయం కోరుతూ సర్ యస్. రాధాకృష్ణన్ గారు జేసిన విన్నపం మూలమున బొంబాయి కలకత్తా, అహ్మదాబాదులనుండి విశ్వవిద్యాలయానికి రూ 2½ లక్షల విరాళం చేకూరెనని తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయ విద్యార్థులయొక్క పెద్దలందరు రజతోత్సవం లోపుగా దాతలుగా చేరియు, పూర్వవిద్యార్థులకు వారెల్లరు విశ్వవిద్యాలయానికి ఆర్థికసహాయ మొసగుచు సహకారం జూపాలనియు, సర్ రాధాకృష్ణన్ గారు ప్రత్యేక విన్నపం గావించియున్నారు. అ. ప్రె.

రాష్ట్రేతరాంధ్రులు

ఆంధ్రమహాసభ కర్తవ్యం

ఆర్. విశ్వేశ్వరరావు, యం. ఏ. బి. టి.

కొలదిసంవత్సరములక్రితము ఆంధ్రరాష్ట్ర సమస్య ప్రజాదృష్టిని ఆకర్షించెను. కాని మన దురదృష్టవశమునను మనలో కార్యదీక్షలేకుండుటచేతను యిప్పటివరకును, మనకు ప్రత్యేకరాష్ట్రము లభించుటకు వీలులేకుండెను. రాష్ట్రములలో నున్న ఆంధ్రులస్థితి బాగాలేదని మనకు తెలియును. యికరాష్ట్రేతరాంధ్రులదుస్థితినిగూర్చి వేరేచెప్పనక్కరలేదు. యీ మధ్య కొందరు రాష్ట్రేతరాంధ్రుల గురించి ఆంధ్రపత్రికలో వ్రాసి, వారిని దుస్థితినుండి తొలగించుటకు కొన్ని సూచనలు గావించుట కొనియాడదగిన విషయము.

ఆంధ్రులు నైజాముసంస్థానము, మైసూరు, బర్మా, బొంబాయి, మధ్యరాష్ట్రము, బెంగాలు, అస్సాము, బీహారు మొదలగుప్రాంతములలో అనేకమంది వలస ఏర్పరచుకొని, చాలకాలమునుండి యచ్చటనే నివసించుచున్నారు. మైసూరుసంస్థానములో 10 లక్షల యాంధ్రులును, నైజాము సంస్థానములో సుమారు 65 లక్షలును, మధ్యరాష్ట్రములో లక్షఏబది వేలమంది యాంధ్రులును, బర్మాలో సుమారు 2 లక్షలును గలరు. ఐనప్పటికిని వారియొక్క యభివృద్ధికి, ఆయాప్రభుత్వములు తగు శ్రద్ధ గైకొనకుండుట శోచనీయము. యీమధ్య మైసూరు సంస్థానములోనున్న ఆంధ్రుల యొక్కయు, నైజాము సంస్థానములో నున్న ఆంధ్రులయొక్కయు కష్టనిష్ఠురములను గూర్చి పత్రికలలో వ్రాయుచున్నారు.

రాష్ట్రేతరాంధ్ర సమస్యలు

రాష్ట్రేతరాంధ్ర సమస్యలను కొన్ని గమనింతము. మొట్టమొదటిసమస్య విద్యాసమస్య. యితర రాష్ట్రములలోని యాంధ్రులకు యీ విషయములో నెట్టి అవకాశములను లేవు మొన్నటివరకును, బొంబాయిలోని యాంధ్రవిద్యార్థులకు మెట్రిక్యులేషను పరీక్షలో తెలుగుభాష, ఒక సబ్జెక్టుగా లేకుండెనంటున, చాల కష్టముగానుండెను. యీ సమస్యనే విశ్వకళాపరిషత్తువారు ఆంధ్రుల కొరకై, తెలుగునుకూడ కోర్సులోనుంచుటకు తీర్మానించిరి. అట్లే, బొంబాయి మునిసిపాలిటీలో కూడ ప్రాథమిక విద్యాలయములు ప్రత్యేకముగా ఆంధ్రులకై స్థాపింపబడెను. ఐనప్పటికిని, ఆంధ్రులయెడల, ఆందరు సవతితల్లి ప్రేమనే చూపుచున్నారనియు, పోలాపూరు మొదలగు ప్రాంతములలో ఆంధ్రుల విద్యాభివృద్ధికై, ఎట్టి యవకాశములు లేవనియు వ్రాయవలసియున్నది.

మధ్యరాష్ట్రములలోనియాంధ్రులు

మధ్యరాష్ట్రములలో సుమారు లక్షఏబది వేల యాంధ్రులు, చాందా, వార్ధా, బిలాస్‌పూరుజిల్లాలలో గలరు. ఐనప్పటికిని వారికి విద్యాసౌకర్యములు లేవు. మాతృభాషలో విద్యను బోధించుటకు పాఠశాలలు లేకుండుటచే, యిచ్చటి యాంధ్రులు వారి మాతృభాషను మరచుచున్నారు. అంతేకాక, యిచ్చటియాంధ్రులు కార్మికకర్గకు లగుటచే వారిమాటను ఎవరును వినుటలేదు. వార్ధాలో సహితము కూలీపనిచేసే సుమారు 800 మంది యాంధ్రులు జీవించుచున్నారు. వారికి మాతృభాషలో విద్యనేర్పించుటకు తగు సౌకర్యములు లేవు. లక్షాధికారియును, హింగనఘాటులోని మిల్లులయధిపతి యగు మెహతాగారివద్ద, దాదలువారు యను ఆయన ఉన్నతోద్యోగిగా నున్నారు. వారు ఆంధ్రజాతికి చెందినను, యిప్పుడు వారికి తెలుగు అసలు రాదు. అనేకసారులు యీవ్యాసకర్తతో, తెలుగులో విద్యను బోధించుటకు అవకాశములు చేకూర్చుటకు కృషి చేయవలయునని రి. యీమధ్యనే, మధ్యరాష్ట్ర, రాష్ట్రేతరాంధ్రులను సమావేశపరచుటకు ప్రయత్నములుచేసితిమి. త్వరలో, మాప్రయత్నములు సఫలీకృతము కాగలవని నమ్ముచున్నాము. అట్లే నాగపూరులోకూడ, ఆంధ్రులకు మాతృభాషలో విద్యనుగఱపుటకు, ఒక్క మద్రాసీ స్కూలుతప్ప, ఇతర మునిసిపలు పాఠశాలలు లేవు.

ప్రభుత్వమువారు గాని, మునిసిపలుసంస్థలు గాని, జిల్లాకౌన్సిళ్లు గాని యీవిషయములో యింతవరకును శ్రద్ధగైకొనకుండుటచే, సుమారు 2 లక్షల యాంధ్రులు, వారిమాతృభాషను మరచుచున్నారు. ఇది యాంధ్రులకు గొప్పలోటు అని చెప్పవలయును.

నైజాంరాష్ట్రములోని యాంధ్రులు

నైజాంరాష్ట్రములో సుమారు 65 లక్షలున్నారు. ప్రాథమిక పాఠశాలలో తెలుగులో విద్యను గఱపుటకుఅవకాశములు గలవు కాని, మిడిలు, హైస్కూళ్లలో, మాతృభాషలో విద్యను యిచ్చుటలేదు. అచ్చట ఉర్దూ, యింగ్లీషు భాషలలో విద్యను యిచ్చుటచే, ఆంధ్రవిద్యార్థులు వారి మాతృభాషలో విద్యను పొందుటకు వీలులేకున్నది.

ఈ మధ్యను యిది అదీకాదని, నైజాం ప్రభుత్వము మాతృభాషలో విద్యను ఇవ్వవలయునను ఉద్దేశముతో, 1948 నుండి ఉర్దూభాషలోనే హైస్కూళ్లలో చదువు నెప్పబడునని ఫర్మాను జారీ చేసిరి. కాని నైజాము సంస్థానములో, ఉర్దూ ప్రజల మాతృభాషకాదనియు, ప్రజలలో చాలమంది తెలుగు, మహారాష్ట్ర భాషలను మాట్లాడుదురనియు, యితరరాష్ట్రములవలె, స్కూలు ఫయినలు వరకు మాతృభాషలో, పాఠములను బోధించవలయుననియు, యీ విధానము విద్యావేత్తలు అంగీకరించిరనియు వ్రాయవలసియున్నది.

ఇట్టి పరిస్థితులలో, ఆంధ్రులకు విద్యావిషయములో గలుగుచున్న కష్టములు ప్రభుత్వమువారికి తెలియజేయవలయును. స్థానిక నాయకులు ఎంత తెలియజేసినను, అంతలాభముండదు. ఆంధ్రులందరు యీవిషయములో శ్రద్ధగైకొని, ప్రభుత్వమువారికి, ఉర్దూలో విద్యను గఱపుటవలన, ఆంధ్రులకు గలుగు నష్టములు తెలియజేసిన, తప్పక యీ విషయమును ఆలోచించెదరు. అంతయు ప్రజాభిప్రాయము మీదనే యాధారపడియున్నది. యీ విషయములో, ఆంధ్రులు శ్రద్ధగైకొనకపోయినయెడల, నైజాము ఆంధ్రులకు చాల నష్టము. తద్వారా ఆంధ్రజాతికికూడ నష్టమని వేరే వ్రాయనక్కరలేదు.

ఇట్లు యితరరాష్ట్రములలోనియాంధ్రులు చాల బాధలుపడుచుండ, మాతృదేశీయులు యింతవరకు, ఎట్టి శ్రద్ధను గైకొనకుండుట శోచనీయము. కాని యాంధ్రరాష్ట్రము రాలేదు అనియు, దానికి కారణము రాష్ట్రము లేకుండుటయే యనియు చెప్పుట కలదు. కాని, యింతటివరకును ఆంధ్రుల యభివృద్ధికై స్థాపింపబడిన యాంధ్ర మహాసభ, యీ విషయములో, తీవ్రకృషిచేయకుండుట చాల శోచనీయము.

ఆంధ్రమహాసభ-కొన్ని సలహాలు

ఈమధ్యనే విశాఖపట్టణములో ఆంధ్రమహాసభ జరుగనున్నది. ఆ మహాసభకు రాష్ట్రేతరాంధ్రులు చాలమందిపోయి వారికష్టనిష్ఠురములు సభవారికి చెప్పవలసియున్నది. ఆంధ్రమహాసభకు రాష్ట్రేతరాంధ్రుని అధ్యక్షునిగా ఎన్నుకొనిన బాగుండును. అంతేకాక ఇతరరాష్ట్రములలోని యాంధ్రులయొక్క హక్కులు, కాపాడుటకు ఆంధ్రమహాసభ సమకట్టుకొనవలయును. యిదివరకు ఆంధ్రమహాసభలో ప్రత్యేకరాష్ట్రము కావాలని గంభీరోపన్యాసములనుగావించి వారు కొంత యధికారము సంపాదించినప్పుడు అక్కర లేదనుచున్న పెద్దమనుష్యులు గలరు. అట్టివారిని మాత్రము అధ్యక్షులుగా ఎన్నుకొనరాదని నా మనవి.

ఆంధ్రరాష్ట్ర సమస్య

ఆంధ్రరాష్ట్ర విషయములో కొంచెము చర్చించెదము. యీ మధ్య భారత సంస్కరణములను గూర్చి, యాలోచించుటకు వచ్చిన హస్సనుగారు, ఫెడరేషను విషయములోను, ఆధునిక రాష్ట్రముల విభజన గూర్చి, సూచనలకై కొందరు రాజకీయనాయకులకు వ్రాసియున్నారని వార్తాపత్రికల ద్వారా తెలియుచున్నది. యిట్టి అవకాశమును ఆంధ్రసభవారు పోగొట్టుకొనక ఆంధ్రరాష్ట్ర విషయముపై యాందోళన చేయవలయును. యిప్పుడు సంస్కరణల కమిషనరుగారు తలచుకొన్నచో ప్రత్యేకరాష్ట్రములకు, సిఫారసు చేయుటకు వీలున్నది.

సరిహద్దులు

ఆంధ్రజిల్లాలకు చేరియున్న ఉత్కళ తెలుగు ప్రాంతములును, కర్నాటక ప్రాంతములును, మధ్యరాష్ట్ర ప్రాంతములును, ఆంధ్రరాష్ట్రములో కిలుపుటకు తీవ్రప్రయత్నములు చేయవలయును. యికనైజాము, మైసూరు, సంస్థానములలోని యాంధ్రుల విషయములో, ఆంధ్రులు తగుశ్రద్ధ గైకొని, వారికి విద్యాసౌకర్యములు వచ్చునట్లు చేయవలయును. భారతదేశములో ఫెడరలు ప్రభుత్వము స్థాపించుటకు ముందు, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణము కావలయునని, ప్రజాభిప్రాయము ప్రభుత్వమువారికి ఒత్తిడి కలుగజేయవలయును.

మహాసభకు హెచ్చరిక

ఆంధ్రులు ప్రారంభ శూరులని పేరుగాంచిరి. దేశము క్లిష్ట పరిస్థితులలో యున్నది. యిట్టి సమయములో ఆంధ్రమహాసభవారు, రాష్ట్రేతరాంధ్రుల యొక్కయు, ఆంధ్రుల యొక్కయు సమస్యలను గురించి చర్చించి తగుచర్య తీసికొనవలయును, మహాసభతో పాటు యితర రాష్ట్రపు ఆంధ్రులుకూడ ఒక ప్రత్యేక సమావేశము చేసికొనిన బాగుండును. విశాఖపట్టణంలో జరుగనున్న ఆంధ్రమహాసభకు రాష్ట్రేతరాంధ్రులు చాలమందిపోయి వారి కష్టనిష్ఠురములు చెప్పుకొనమని మరీమరీ కోరుచున్నాను.

యువక ఉద్యోగి ఉన్నతోద్యోగమును వడసెను


దొరగారు పిలుస్తున్నారోయ్. నీవు లెక్కలలో తప్పులనే కివాటట. లెక్కలలో గట్టివాడవే. ఎందుకిట్లు తప్పులు చేయుచున్నావు?
నేనేమి చేస్తుకోయ్. ఈ డిపార్టుమెంటులో పనిచాలా యున్నది. నేనెంత అలసట లెందుచు ఆయాస పడుచున్నానో నీకే తెలుసుగా
అయ్యా, క్షమించండి. ఇటీవల ఎందుకో మనస్థిమితతయే లేదు. ఎల్లప్పుడు అలసట గాను, నీరసముగాయుండును
ఇట్లు తప్పులు చేయుట ఇది మొదటి సారిగాదు. ఇంకొక్క ఛాన్స్ మాత్రమే ఇచ్చెదను. నీవు మాత్రము పటుత్వమును సంపాదించవలెను. ఒక డాక్టరు సలహా తీసుకో
డాక్టరు లేదు
డాక్టరుగారూ, తెల్లవారు లేచునప్పుడుకూడా శ్రమ. నా పనిని చక్కగా చెయలేను
లేచునప్పుడు అలసట. దినమంతయు పటుత్వములేదు. ఇది "ఉదయాది అశక్తత"కు నిదర్శనము. నీవు పగలు వినియోగపరచిన శక్తిని రాత్రి నిద్రించునప్పుడు తిరిగిసంపాదించుటలేదు. ప్రతిరాత్రి హార్లిక్స్ సేవించుము. జ్వరముమరియితరరోగాదులననుభవించిన వారికి మాపివగుణమే నీకూ మాపి నీకశక్తిపటుత్వము చేకూర్చును
అలాగుననే ప్రతిరాత్రి
ఏమి ఆశ్చర్యము! హార్లిక్స్ నక్కొనకనూరక పుడుమనిగా చేసింది
ఉన్నతోద్యోగము మీద నన్ను హెడ్ ఆఫీసుకు వచ్చే నెలలో పంపెదనని దొరగారు చెప్పినారు ఆహా! ఏమిబాధాఛాన్స్!
ఎంతో అద్భుతపంతుడవయ్యా నీవు!
(ఆలోచించును) ఇంతటికి హార్లిక్స్ కారణము. దీనికి కృతజ్ఞుడను
దీనికి తగినవాడే యని ధృడముగా చెపుచున్నాను
హార్లిక్స్ నూటికి నూరుపాళ్ళు పుష్టి నిచ్చునది లాన అజాగ్రతను అతి నవచైతన్యమును గలుగ చేయును. రోగస్థులగా నున్నవారిలను ఏ రోగమను వచ్చింపక యుండుటకును, రోగస్థులగా నున్నవారిలను ఏ రోగమునకు ఆలస్యమగకుండ అరికట్టుటకును, ఆరోగ్యవంతులగా నున్నవారిలను ఆరోగ్యమును పెంపొందించుటకు హార్లిక్స్ మాల్ట్ అనునది మాత్రమే సాధనమగుచున్నది.

నా జీవితములో ఇంతవరకు ఒక్క యోగ్యతాపత్రమునైనను వ్రాయలేదు- అయితే, దీనియొక్క నిజత్వంను ఏన్యాయస్థానమునందైనను రుజువుపరచగలను !

జీవితపు యోగ్యతను ఇప్పుడు అనుభవించుచున్నాను.

ఎదురేగాని దేహారోగ్యముచేత నిలకడగా నున్న

IRVING'S
Yeast-Vite
TONIC TABLETS

ఇర్వింగ్స్ ఈస్ట్ వైట్ టానికిబిళ్లలు సేవించుట మంచిది.

అయ్యా, ఇది అయాచితమైన యోగ్యతాపత్రిక. దీనియొక్క నిజత్వమును ఏన్యాయస్థానమునందైనను రుజువుపరచగలను. ఎట్టిప్రసిద్ధమైన టానికైనను ఇదివరకు నా కొకవిధమైన సందేహము ముండెడిది.

ఇప్పుడు నేను 60 ఏండ్ల వృద్ధుడను. ఎల్లప్పుడు కష్టతరపనులుచేయుట నా అలవాటు 5, 6 ఏండ్ల క్రిందటవరకు ఆరోగ్యముతో దృఢకాయుడనుగనే యుంటిని. అప్పటినుండి కడుపులో జఠరసంబంధమయిన నొప్పులతో విపరీతముగా కష్టపడుచుంటిని. మోక్షము లేదనుకొంటిని. ఏమందుసుంటియో లాభము లేదుపోయెను. ఒకరకము ఈస్టైటెబ్ పరీక్షించదలచితిని. దీనివలనయైనా నీకు చెప్పనదలంచియు నిజము. టిబిరకుసుగోగ్యతను ఇప్పుడు అనుభవించుచున్నాను.

ప్రతియొకరికి దీనినే నిస్సందేహముగా సిఫారసుచేసెదను. ఇప్పుడు ఆకలి బాగుగా వేయుచున్నది. నీరసత్వము దూరమైనది. ఏ ఆహారము తిన్నప్పటికి సులభముగా జీర్ణించుకోగలను. మనుష్యులస్థితికి తనుగుణమున చూపెట్టును. దేహారోగ్యము చెడి నీరసముగా నుండువా రందరికి దీనినే సేవించునట్లు బోధించెదను.

నా జీవితములో ఇంతవరకు ఒక్క యోగ్యతాపత్రికనైనను వ్రాయలేదు. నానిజస్థితిని జూడి మీకువ్రాయుట నాకర్తవ్యమని తలంచితిని. దీనిని నదివినవారందరికి తెప్పించుట లాభమగునని నానమ్మకము. నీరసముగానుండువారు ఈస్ట్ వైట్ సేవించుట మంచిది. ఫలములో అనుమానములేదు. ఈ నాపత్రమును ప్రకటించుటలో నాఅభ్యంతరము లేదు.

ఇట్లు, జి. డి. (G. D.)

రహస్యము

ఏ, టమిన్ ఘరాశకుగాను మంచు కొవడి సంబంధమైన శక్తి, గొప్ప దార్ఢ్య నలభిమేర ఇతర టానికు సంబంధమైన మంచు ఉనుములు శాస్త్రీయముగా కలుపబడినవి. సర్వత్ర మంచిపేరును సంపాదించుటకు ఇదియే రహస్యాళరణము, అత్యల్పశాలములో గుణమును దూరు టానిక్ అన్న ఈస్ట్ వైట్ కే ప్రథమస్థానము.

గుణము చేసిన్న డబ్బు ఇవ్వకుడు

"గుణము లేకున్న డబ్బు ఇవ్వబడును" అనుపదమును మీ కెప్పుడైన అంగీకరించివారా? లేకున్న ఇప్పుడైనా అంగీకరించుడు, మీ ఆరోగ్యము చెడినదా, నిద్రపట్టలేకున్న, తలనొప్పి, వాతరోగము ఇత్యాదులచే బాధపడుచున్న ఏమిమిగుడవద్దనైనా లేదా బ్లడులోనైన ఈస్టైటెబ్ విత్తుల కిసా నొకబాటిలినైనను, అందులో కడుపరపరితిని సేవించుడు, మీకు తృప్తిగలుగకున్న ఉత్తరబిల్లిని గ్యారంటీ కీలుతో సహా మాకు పంపుడు మీ డబ్బు మీకు వాపసు ఇవ్వబడును, ఇర్వింగ్స్ ఈస్ట్ వైట్ విత్తులు అందరు కొనుగోలుపడ్డ స్టైల్లో దొరకును.

సోల్ మాన్యుఫాక్చరర్సు:
ఇర్వింగ్స్ ఈస్ట్ వైట్ లిమిటెడ్, వాట్ఫర్డు-ఇంగ్లాండు.

చెన్నపురి ధరలు

మదరాసు, సెప్టెంబరు 16

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

2¾% 1948-52 97/12/0 3% 1941 100/1, 3% 1951-54 99/15, 3% డిఫన్సు ఋణము 1946 102/- 3% 1963-65 95/1 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-4-6 4% 1948 103/14 104/- 4% 1960-70 110-11-0, 4½% 1955-60 113/14 5% 1945-55 111/4.

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% 1952 99-5-0 3% 1953 99-4-0, 3% 1959 97-0-0.

మైసూరు ప్రభుత్వము

3% 1956-61 105/0, 3½% 1951-56 108-0-0, 108-2-0 4% 1953-63 115/10, 5% 1955 127/8, 6½% 1941-51 101/-

కొచ్చిను ప్రభుత్వము

3½% 1956-61 104/14, 5% 1942-53 5% 1955 105/8 4½% 1956 105/0.

వేరుసెనగలు

చెన్నపురి, సెప్టెంబరు 16:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మిషీన్ పప్పు ఆఫీసురకం 32-12-0 33-4-0

స్థానిక రకం

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం 68-0-0 ఎక్సుపెల్లర్ 70-0-0, 71-0-0

తెంకాయనూనె కాండి పెగాంగ్ 500 పౌ గలది వెల కొలంబో 54-0-0 75-0-0

ఆముదము (నిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 83-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 16:—

ప్యాక్టరీ		29-0-9
కాన్పూరు	28-4-9	28-10-9
ఈయ్యూరు		28-4-9
సామర్లకోట		28-2-9

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, సెప్టెంబరు 15:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు మందంగా నుండెను. చాలావరకు అన్నివాటాలలో లాభనిర్ణయంవల్ల ధరలు పడిపోయెను. జపాను బాండ్లజేల కొన్నిగా అభివృద్ధిగాంచెను. గిల్టు ఎడ్జీలు నిలుకడతో నుండెను. రైలుపట్టాలు, నూనెవాటాల నెలలు మందగించెను. వాల్ స్ట్రీటు వ్యాపారం మందంగా నుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

లండను, సెప్టెంబరు 15:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-7/16	23-7/16
బౌన్సుబాక్ బంగారు పౌ	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, సెప్టెంబరు 15:—

	కడపటిధర	నేటిధర
కూపాయిపత్రములు 3½%	పౌ 69½	69½
కాన్సోల్సు 2½%	82 3/4	82-3/4
కన్వర్షనులోను 3½%	106-1/8	106-1/16
యుద్ధపత్రములు 3½	106-5/16	106-5/16
కండింగులోను 4%	116⅝	116-1/4
కన్టరీబాండ్లు 4%	పౌ 112⅞	112⅞
బార్డర్లు బ్యా॥ ఐ. ఎ. & సి.	9-3/8	9-1/4
ఈస్టరను బ్యాంకు	పౌ 4-3/4	4-3/4
హాంగ్ కాంగ్ ప్యాంకేబ్యాంకు	77/-	77½
సీమన్ల్ బ్యాంకుఆఫ్ ఇండియా	32½	33/-

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 15:—

	శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
అక్టోబరు	17.89/17.89	17.71/17.71
నవంబరు	18.08/18.10	17.90/17.91
డిసెంబరు	18.13/18.13	17.95/17.95
జనవరి 1942	18.29/18.29	18.08/18.10
మార్చి	18.40/18.41	18.21/18.21
మే	18.44/18.44	18.25/18.25
జూలై		18.41
మధ్యరకము హాజరు	8.59	

October (Highest) 17.87 at 11.55
,, (Lowest) 17.70 at 14.35

న్యూయార్కు మారకం

న్యూయార్కు, సెప్టెంబరు 15:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
డి. టి. న్యూయార్కు	లండను మీద	4.03½ 4.03½

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 15:—

వ్యాపారానికి గిరాకి యుండినందున బొంబాయి షేర్ మార్కెటులో వాటాల ధరలు నిలుకడతో ప్రారంభమై అభివృద్ధిగాంచెను. తాతాస్టీల్ వాటాల వెల స్థిరంగా నుండెను. మిల్లువాటాలు పెరిగెను. 3½% జి. పి. మార్పు లేకుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% 1948-52 97/12, 3% ఋణము 1941 100/1, 3% 1951-54 99/13, 3% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% ఋణము 1947/50 103/4, 4% 1943 103/15, 4% ఋణపత్రం 1960-70 110/8, 4½% 1955-60 114/-, 5% 1944-55 111/6, 3% 1946 102/,

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 342/8, బొంబాయి కలంకారి 1225/-, సెంట్రల్ ఇండియా 395/8, సెంచరీ 521/-, కొలాబా 221/-, గోకాక్ 258/-, ఇండియన్ స్పిన్నింగ్ 148/-, కోహినూర్ 122/0, ఫోనిక్సు 355/-, సోలాపూరు 400/0, సింప్లెక్సు 154/8, స్వదేశీ 397/-, విష్ణుమిల్లు దూది 1361/-,

మిశ్రమములు

అల్ కాక్ 640/-, కలాపూర్ షుగర్ 242/-, బొంబాయి బర్మా 517/8 బొంబాయి బర్మా(కొత్తది) 180/- బొంబాయి స్టీం 402/8, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 158/, బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3 9 9, సింధియా స్టీం 25/2, శివరాజ్ పురు 43/8, ఆంధ్రవల్లి 1755/-, తాతా పవర్ 1840/-, తాతా హైడ్ 191/8, తాతా స్టీల్ (డిఫర్డు) 2 40/-, తాతా (ఆర్డినరీ) 400/8, ప్రెమియర్ కన్స్ట్రక్షన్ 120/8, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 34/15, బర్మా కార్పొరేషన్ 4/10 ఇండియన్ కాపర్ 2/4/0, ఎలెక్ట్రిక్ అజ్మీరు 12/3, బొంబాయిసుబర్బను 187/8

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 154/8 న్యూ ఇండియా ఇన్సురెన్సు 54/8, తాతా స్టీల్ 6% 1-వ ఋణము 213/-, 7½% 2-వ ఋణము 153/8

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 49/4, ఇంపీరియల్ పూర్తిగా నెల్లించినది 1620/-, సగము నెల్లించినది 402/8, బ్యాంకు ఆఫ్ ఇండియా 47/8, రిజర్వు బ్యాంకు 113/4.

మదరాసు రేడియో

(17-9-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం : 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. ఫిలింపాటల రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8.25 గం. శ్రీ అయ్యగారి సోమేశ్వరరావు (వీణ) 9-0 ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం శ్రీ అయ్యగారి సోమేశ్వరరావు (వీణ) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగువార్తలు. 2.10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-30 గం. నేటిరాగం. (ఖర హర ప్రియ) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. 4-30 గం. యూనోషిమను సంగీతపు రికార్డులు. 5-0 గం. తిరుచినాపల్లిలోవలె. 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి జానకి శ్రీనివాసన్ (గాత్రం) 6-30 గం. శ్రీ కే. మల్లారియ్య (నాగస్వరం) 7-0 గం. యుద్ధావసరములగూర్చి తమిళమున ప్రసంగం. (శ్రీ టి. ఏ. వి నాథన్) 7-10 గం. మణిమేఖలై రికార్డు. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగువార్తలు 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. జంత్రపమ్మేళనం. 8-15 గం. "చిరంజీవి" శ్రీ పురాణం కుమారరాఘవశాస్త్రి తెలుగు నాటకం. 8 30 గం. తిరుచినాపల్లిలోవలె. 9-0 గం. గ్రంథవిమర్శ. 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు 9-45 గం. యుద్ధవార్తల విమర్శ (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలం 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్ల లోవలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్ల లోవలె 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-30 గం. కన్నడమున వార్తలు. 6 40 గం నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీమతి ఏ. శారదగాత్రం 10-30 గం. మధురమణి, రాజం, పుష్పవనం రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం : 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి టి హంసవల్లి (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. శ్రీమతి టి. యం. హంసవల్లి (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయకప్రసారం. 2 30 గం. ముగింపు

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం వాయులీన విద్వాంసులసమ్మేళనం-మైసూరు టి. చౌడయ్య (ఫిడేలు). శ్రీ పి. చిన్నప్ప శ్రీ పి.గురురాజప్ప (ఫిడేలు), శ్రీ సి. ఆర్. మణి (ఫిడేలు), శ్రీ వి. నేతురామయ్య (ఫిడేలు), శ్రీ యం. యస్. శక్తివేల (మృదంగం) 5-45 గం. ఏ. ఐ.ఆర్. విద్వాంసుల గోష్ఠిగానం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ వి. కే. రాఘవమీనన్ (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. కచదేవయాని రికార్డులు. 7-15 గం. వార్తావిమర్శ 7 30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ వి. కే. రాఘవమీనన్ (గాత్రం) 8-30 గం. వాయులీన విద్వాంసుల సమ్మేళనం - మైసూరు టి. చౌడయ్య (ఫిడేలు), శ్రీ పి. చిన్నప్ప (ఫిడేలు), శ్రీ టి. గురురాజప్ప (ఫిడేలు) శ్రీ సి. ఆర్. మణి (ఫిడేలు), శ్రీ వి. నేతురామయ్య (ఫిడేలు), శ్రీ యం. యస్. శక్తివేల (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9 45 గం యుద్ధవార్తల విమర్శ. (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. ముగింపు.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, సెప్టెంబరు 15

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

బ్రోచ్ (గ్రా॥ స్టా॥ ఏప్రిల్ మే 1942)	265 4-0	
ఉప్పూ డిసెంబరు జనవరి)	202 12 0	
బెంగాల్ (డిసెంబరు జనవరి)	158-8-0	
బ్రోచ్ (గ్రాత్త ఏప్రిల్-మే 1942)		
,, ,, అర్జల్ఖిళ్ళ	270 8	
,, ,, అర్జల్పుగర	265 0-0	

దూదిధర తక్కువలో ప్రారంభమై తరవాత వ్యాపారంవల్ల పెరిగి మళ్లీ కొంతమందగించి ముగింపువేళకు వెల తక్కువగానే యుండెను.

మద్రాసు హైకోర్టు :

ఇన్‌కంటాక్సు తగాదా

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ వార్డ్సువర్తు, న్యా॥ పతంజలిశాస్త్రిగారలు)

చెన్నపురి, సెప్టెంబరు 15:—

పిఠాపురం మహారాజావారు 5-4-33 వ తేదీన (అనగా 1939 సం॥ పు 7 నెం. ఇన్‌కంటాక్సుచట్టం అమలులోనికి రాకపూర్వం) తమ నలుగురు కుమార్తెలకు కొన్ని ఆస్తులను వారి అనుభవం నిమిత్తం కొన్ని మరణశాసనములో బడిన దానపత్ర ప్రకారం యిచ్చియుండిరి. సదరు దానమును పునర్నిర్ణయాధికారం చేసే అధికారం వారికి కలదు. ఇట్టి సందర్భంలో ఈ ఆస్తులయొక్క ఆదాయం పిటిషనరు అయిన పిఠాపురం మహారాజావారిది అవునా కాదా అను ఇన్‌కంటాక్సు కమిషనరు కేసిన రిఫరెన్సు సందర్భమున న్యాయమూర్తులు నేడు సమాధానమిచ్చిరి.

5-4-33 తేదీన పిఠాపురం మహారాజావారు కొన్ని ఆస్తులను (ఇన్‌స్ట్రుమెంటు ఆఫ్ ట్రస్టు అండ్ సెటిల్‌మెంటు పేరిట) నల్గురు కుమార్తెలకు తామే ఖామందారులుగ, కొన్ని మరణశాసనములో బడిన దానపత్రమును వ్రాసి ఆ ఆస్తులన్నియు ట్రాన్సుఫరుచేసినవారి ఆస్తి క్రిందగనే పరిగణింపబడును. అస్సెసీ అనగా పిఠాపురం మహారాజావారు సదరు చట్టం సెక్షను 16 (1) సి మొదటి పేరాలో తెలపబడిన ఆస్తులక్రింద సదరు దానమునుచేయబడిన ఆస్తులురావనియు సెక్షను రెండవ భాగంలో తెలుపబడినటుల పునర్నిర్ణయాధికారముకల ఆస్తులక్రింద తాము కొమార్తెలకు యిచ్చిన ఆస్తులు పరిగణింపదగినియు 1-4-39 పూర్వం చేయబడిన ట్రాన్సుఫరకు అమెండుమెంటు అక్టు వర్తించదనియు, మొదటిపేరాలోఉన్న 1939 సవరణచట్టానికి ముందుగాని ప్రారంభమునగాని వ్రాయబడిన" అనుమాటలు రెండవపేరాలో లేకపోవుటవలన సుజస్తు ఆదాయపీకు అసలు వర్తించదనియు తెలుపుమా మహారాజావారు పన్ను విధింపబడినందులకు ఆక్షేపణ తెలిపిరి. సదరు ఆస్తులు అస్సెసీకి చెందినవిగనే యుండి వారియజమాయిషీక్రిందనే ఆదాయమువసూలు చేయబడుచూడబడుచుండుటవలనను, పునర్నిర్ణయాధికారము తమకు దానపత్రమును ఆయన వ్రాయుటవల్లను ఆదాయక్రిందనే యుండుటవల్లను ఇన్‌కంటాక్సుచట్టం 16 (1) సిక్రిందఅప్పటికే సవరణచట్ట నిబంధనలు అమలులోనికి వచ్చుటవలన 1939-40 సం॥ నకు సదరు నిబంధనలు వర్తించనందున ఆక్షేపణలను ఇన్‌కంటాక్సు ఆఫీసరు త్రోసివేయుచు 39-40 సం॥ నకు పిఠాపురం మహారాజావారిపై సదరు ఆస్తులకు ఆదాయపుపన్ను విధించెను. అప్పీలుపై రాజమండ్రి అస్సెస్టెంటు ఇన్‌కంటాక్సు కమిషనరు ఇన్‌కంటాక్సు ఆఫీసరు నిర్ణయమును భాగుపరచెను. దానిపై ఇన్‌కంటాక్సు కమిషనరు సదరు ప్రశ్నను హైకోర్టువారికి రిఫరుచేసెను.

న్యాయమూర్తులు ఇన్‌కంటాక్సు కమిషనరుకు అనుకూలముగను అస్సెసీ అయిన పిఠాపురం మహారాజావారికి వ్యతిరేకముగను సమాధానము నిచ్చిరి.

శ్రీ చింతపంట్ల రాఘవరావు వి. వి శాస్త్రి, జి. సి. వెంకటసుబ్బారావుగారలు మహారాజావారి తరపునను శ్రీ కె వి శేష అయ్యంగార్ ఇన్‌కంటాక్సు కమిషనరు తరపునను వాదించిరి.

* * *

ఉరిశిక్షతొలగించబడింది

(న్యా॥ కింగ్, న్యా॥ హాబెల్ గారలు)

చెన్నపురి, సెప్టెంబరు 15:—

గుంటూరుజిల్లా చినకాకాని వాస్తవ్యుడు కమ్మసలజుడునను చల్లా సీతారామయ్య, 13-8-41 తేదీన కొత్తారంగారావు అను వతనిని అర్ధరాత్రి కత్తితో బుర్రపెకొట్టిచంపే పని మోపబడిన నేరములో అస్సెసర్లు అతను నేరముచేయలేదనగా, గుంటూరు జిల్లాజడ్జి అతను నేరముచేసెనని నిర్ణయించి ఐ. పి. సి. 302 సెక్షనుక్రింద ఉరిశిక్ష విధించిరి. హత్యకారణము చనిపోయినవాని మేనకోడలితో యుద్ధాయికి సంబంధముండెననియు, పూర్వవైరుగ్యమనియు తెలుపబడెను. ముద్దాయి అప్పీలుపై, అతను హత్యచేసెనన్నటకు తగిన ఋజువు సాక్ష్యములేదని న్యాయమూర్తులు ముద్దాయి నిర్దోషియని ఉరిశిక్షతొలగించిరి. శ్రీ కె. ఎ. ఎస్. జయరామ అయ్యరు, కొత్తా రఘురామయ్య, ఎ. రామచంద్ర రావుగారలు అప్పెలెంటు తరపునను పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషను తరపునను వాదించిరి.

నరసారావుపేట మునిసిపాలిటీ

కాంగ్రెసు సభ్యుల రాజీనామాలు

నరసారావుపేట, సెప్టెంబరు 14:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని ఆజ్ఞానుసారము యీనాటి పుదయమున మునిసిపల్ సంఘ కార్యాలయమునందు స్థానిక పురపాలకసంఘ కాంగ్రెసు సభ్యులు శ్రీ పాటిమల్ల సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద సమావేశమై యీ నెల 15 వ తేదీ గోపల తమ పురపాలకసంఘ సభ్యత్వమునకు రాజీనామాలు యిచ్చుటకు అంగీకరించుచు తీర్మానించుకొనిరి. (స్వ. వి.)

నరసాపురంలో వర్షము

నరసాపురం, సెప్టెంబరు 14—

వర్షముకొరకు రెండుమాసములనుండి ప్రజలు ఘోరముగా పెట్టగా యీలోగా అనేక సార్లు కప్పలను ఊరేగించగా చిట్టచివర కు యీ ప్రదేశము నరసాపురములో వర్షములు దిగినవి. శుక్రవారమరాత్రి 8 గంటలవేళ వర్షము ప్రారంభమైనది. యిప్పటి వరకును పన్నెండుగంటలు పడుచునే యున్నవి. మొత్తముమీద మొన్న రాత్రి మొదలు యిప్పటివరకును రెండుదుక్కుల వర్షము పడియుండును. భూమి చల్లబడినది. (స్వ. వి.)

క్రొత్త అడ్వొకేట్లు

చెన్నపురి, సెప్టెంబరు 15:—

ప్రధాన న్యాయమూర్తి న్యా॥ వార్డ్సువర్తు, న్యా॥ పతంజలి శాస్త్రిగారలు ఎదుట శ్రీ టి. సి. ఎ. రామానుజాచారి, యస్. టి. రామానుజం, పి. ఎస్. రామమూర్తి సి హెచ్. వీరయ్య, ఎ. గోపాలకృష్ణమూర్తి, డి. కృష్ణంరాజుగారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్చుకొనబడిరి.

తిరుపతిగోడుగుల ఊరేగింపు

తిరుపతిగోడుగులు రేపు 17 వ తేదీన ఉదయం 6 నుండి రాత్రి 7 వరకు చిత్రాదిచేటలోను, రాత్రి 7 నుండి 1 గంటవరకు సెకియామిటు డివిజనులోను ఊరేగును.

వెండి బంగారు ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 16—

పసరము 1-కి (రోకుధర)		28 9 6
పసరము 1-కి (చిల్లరధర)		28 10-0
మింటు బార్ గోల్డు తులా 1-కి (రిడి)		42 0 0
,, ,, (వా)		42-2 6
నోట్లమూసా తులము 1-కి		41 12 0
సీమ వెండి తులము 100-కి (రిడి)		64-0 0
వెండి ,, (వాయి)		63-1 0
వెండి తులము 1-కి		0 10-6

ఆస్పో మలేరియా జ్వరమును నత్పి వేయును.

'ఆస్పో'

ASPRO DOES NOT HARM THE HEART OR STOMACH

ఇండియాకు నొప్పులను, జ్వరమును పోగొట్టి సేవ చేయుచున్నది

మీరు ఒక అణాతో సేస్వస్థత పొందగలరు

ANNA 1940 INDIA

BOMBAY MADRAS

MADE IN ENGLAND

ASPRO REG. TRADE MARK TABLETS

ఆస్పో గుణములు :

తలనొప్పిని 5 నిమిషములలో ఆపును.
కీళ్లనొప్పులను ఒక్క రాత్రిలో నివారించును.
జ్వరమును కొద్ది నిమిషములలో తగ్గించును.
పండ్లనొప్పిని పార్శ్వపునొప్పిని తత్ఫలము నిలిపివేయును.
పోటులను, నొప్పులను శాంతింపచేయును.
నిద్రలేనివారికి హాయి అయిన నిద్రమ కలిగించును.
చికాకును పోగొట్టును.
స్త్రీల బుతుశూలలను పోద్రోలును.
పుక్కిలింతగా ఉపయోగించిన గొంతు నొప్పి మాయమగును.
జలుబులను, ఇన్ఫ్లుయెంజాను పటాపంచలు చేయును.
డెంగ్యూ జ్వరమును అతి త్వరగా పోగొట్టును.
అండువ్యాధుల వారినుండి కాపాడును.

'ఆస్పో' మలేరియా జ్వరమును శీఘ్రముగా హరించును, మరియు, నొప్పులను పోటులను నిలిపివేయును.

'సీల్‌పైటు' ప్యాక్‌లో ఉన్న ఆస్పో ఏండ్లపర్యంతము శుద్ధముగాను, తాజాగాను ఉండును.

'ఆస్పో' గుండెకుగాని, పొట్టకుగాని చెడుపుచేయదు.

పిన్నలును పెద్దలును కూడ దీనిని నిర్భయముగా వాడవచ్చును.

వెల : 3 బిళ్లలు అణా 1. 30 బిళ్లలు అణాలు 10.

అన్నిచోట్లను అమ్మబడును.

పసిబిడ్డ సయితము 'ఆస్పో'ను నిర్భయముగా వాడవచ్చును.

సూచన: సీలుపైటు పాకెటులోని ఆస్పో బిళ్లను నీటిలోముంచిన మూ అవి పొడిగానే ఉండును.

డిస్ట్రిబ్యూటర్లు: జె. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్., పో. బా. 1370. (ఫోను 3126), బ్రాంచీలు.

మీనోటిని, పండ్లని, శుభ్రపరచుకొనుటకు సరియైన పద్ధతిని తెలుసుకోండి

వద్దు!

గరుకు పదార్థాలతో పండ్లు తోముకున్నట్లైతే, గీతలుపడి పండ్లు నాశనమౌతై. అంటువ్యాధులకి స్థానమిచ్చి మీనోటికి అపాయకరమైన అనారోగ్యాన్ని కలుగచేస్తుంది.

ఆపుము!

మీ పళ్ళ జీవుల్ని నాశనంచేసే గిబ్సు దంత చూర్ణంతో చక్కగా శుభ్రపరుచుకోటమే నిరపాయకరమైన మార్గం. ఎల్లప్పుడు ఆరోగ్యకరమైంది గిబ్సు దంతచూర్ణం. ఇది పండ్లను స్వచ్ఛంగాను, నోటిని పరిశుభ్రంగాను, దుర్వాసన పోవునట్లుగాను చేస్తుంది. చాలా తక్కువ ఖరీదుతో ఎక్కువ రోజులు వాడవచ్చు.

Gibbs Dentifrice

ప్రత్యేక ఉచిత బహుమానము

పండ్లను శుభ్రపరచుకునే సక్రమమైన మార్గాన్ని ఇప్పుడే అవలంభించండి. నిరపాయకరమైన, వెల తక్కువైన గిబ్సు టూంపిల్ కు Dept. GD. 261 Post Box 822 Bombay అని వ్రాయండి, ఉచితముగా పంపబడును.

GD.4—563 TL. D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

కొలంబో రబ్బరు

కొలంబో, సెప్టెంబరు 15 —

నేడు రబ్బరువెల చాప 55½

క్రేప్ 57 సెంట్లు.

శనివారంనాటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి) రూ 32/50
కొబ్బెరనూనె పెల్లది యస్. ఓ బి టన్ను 1-కి) రూ. 317/00 (నామకం)

బొంబాయి పంటలు

బొంబాయి, సెప్టెంబరు 15:—

గోధుమలు	(మే)	రూ 6-12-0
అవిశెగింజలు	(మే)	రూ 9.2-3
వేరుసెనగలు	(ఫిబ్రవరి)	రూ 44-10-6

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, సెప్టెంబరు 15:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు నిలుకడతో నుండెను. స్పెకులేటివు వాటాలకు కొంత గిరాకి యుండెను. ఎప్పుడూ గిరాకి యుండే వాటాల ధరలు మాత్రము మార్పు లేకుండెను. బొగ్గులు, దూది నూలుమిలు, తేయాకుల ధరలు నిలుకడతో నుండి వ్యాపారము సుగమముగా జరిగెను. గవర్నమెంటు సెక్యూరిటీలు స్థిరంగా నుండెను.

ఆంధ్రమహాసభకు సూచనలు

ఆంధ్రపత్రిక

పందలపాక "భారతమాత" చేనేత బట్టలు
దసరాలో ధరించి విజయలక్ష్మిని బడయుడు.
ది ఇండియన్ హోమ్‌లూమ్ టెక్స్‌టైల్స్ కంపెనీ (రిజిస్టర్డు)
పందలపాక, తూర్పుగోదావరి జిల్లా.

'అసంతాపంమే హృదయం'

రాజకీయనాయకుని లక్షణం - సర్ సి. పి. రామస్వామయ్యరు నిర్వచనం

శ్రీ సి. రాజగోపాలాచారిగారి చిత్రపట ఆవిష్కరణ

చెన్నపురి, సెప్టెంబరు 16:—

సుప్రసిద్ధ ఆంధ్ర చిత్రకారుడగు శ్రీ ఎస్. ఎస్. చేమకూర్ గారిచే చక్కగ రచింపబడి త్యాగరాయ నగరపౌరులచే దక్షిణ భారత హిందీ ప్రచారసభకు బహూకరింపబడిన శ్రీ సి. రాజగోపాలాచారిగారి తైలచిత్రపటమును నిన్న సాయంత్రం త్యాగరాయనగరంలో హిందీ ప్రచారక సభావరణలో జరిగినసభలో సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు బహిరంగపరచిరి. సభకు పెక్కుమంది స్త్రీపురుషులు విచ్చేసిరి.

శ్రీ ఇ. వి. సుందరరెడ్డిగారు ఆగ్యతులకు సుస్వాగతమొసంగుచూ, రాజకీయములలో భేధాభిప్రాయములున్నను, మైత్రేయమునకు ఆటంకమవరాదనియు, హిందీ ప్రచారము, మద్యనిషేధము, ఆలయప్రవేశము, బుర్రవిరాగసహాయమునకు తోడ్పడి ప్రజల హృదయములను చూరగొన్న త్యాగరాజనగర పౌరుడగు రాజగోపాలాచారి చిత్రపటమును ఏతత్ వాసులు అతనికి ప్రియతమమగు హిందీప్రచారక భవనమునందు నెలకొల్ప సంకల్పించుట అతని నెచ్చెలియగు సచివోత్తముడు దానిని ఆవిష్కరణ మొనర్పనుండుటయు ముదావహ మనిరి.

సర్ సి. పి. రామస్వామి అయ్యర్

సుప్రసిద్ధ ఆంధ్రచిత్రకారుడగు శ్రీ. ఎస్. ఎస్. చేమకూర్ జీవకళయుట్టిపడునట్లు రచించిన శ్రీ సి. రాజగోపాలాచారిగారి తైల చిత్రపటమునా విష్కరణము చేయు సందర్భమున సచివోత్తమ సర్ సి. పి. రామస్వామయ్యరుగారు తన మిత్రుడును, గొప్ప వ్యక్తియగు రాజాజీ చిత్రపటమునా విష్కరణముచేయు కార్యము తమకు ఒప్పజెప్పినందులకు కృతజ్ఞత తెలిపిరి. ఈ కార్యమును తాము చేయుటలో అయుక్తి కన్నయుక్తత హెచ్చుగ నున్నదని తలంతుమనియు, దీనికి దొరకొనినపుడు తమకు సంస్థమాశ్చర్యములు కలిగినవనియు అయినను బాధ్యతను గుర్తించియే యిందుల కొడంబడితి ననియు, ఈ ప్రాంతమున జెంటు సతితో గూడా హిందీ ఉద్యమము ప్రారంభించి, దేశైక్యతకు హిందీభాష దారితీయునని తాము అపుడే గుర్తించితిమనియు, హిందీ ఉద్యమమునకు అత్యంతము తోడ్పడిన రాజాజీకి ప్రియతమమగు హిందీప్రచారభవనమున వారి చిత్రము నెలకొల్పబడుట యెంతయు సముచితముగ నున్నదనిరి.

రాజాజీ ప్రశంస

సాధనమార్గములు వేర్వేరైనను ఆదర్శము ఒకటే అని తెలుసుకొని, భిన్నమార్గావలంబకులు పరస్పరము అన్యోన్యవర్తనులై మెలగుట నెన్నగరమందలి రాజకీయవేత్తలందరి ఉత్తమ గుణ మనవచ్చును.

తమ మార్గమును అనుసరించ నంతమాత్రమున ఒక వ్యక్తిని త్యాజ్యుడుగను, నిందుడుగను ఎందరాదు. హోమ్‌రూల్ ఉద్యమమునందు ఆయన నాకు సహచరులుగనుండిరి. తరువాత మామార్గములు భిన్నయయ్యెను. నేలంపురపాలకసంఘాధ్యక్షుడుగ ఆయన తనపౌరధర్మమును కొంత నిరంకుశముగ నిర్వర్తించెను. నిరంకుశవర్తనము నామిత్రునకు క్రొత్తగాదు (నవ్వు) న్యాయవాద వృత్తియందు పెక్కుమంది పగిది ఆయన పేర్గాంచెను. ప్రతిపక్షు లెంతనొప్పించినను తా నొవ్వక, పరులను నొప్పింపక, సరసవర్తనముతో మెలంగుట రాజకీయవేత్తలకు ఉండవలసిన లక్షణమని నోమక చక్రవర్తి మార్టిన్ ఆరిలియస్ గారు ఎన్నడో వచించి యుండినమాట ఇప్పుడు ఎంతయు గుర్తించదగియున్నది. ప్రతిపక్షీయొక్క దృక్పథము నెరింగి ఎవరి ఇష్టానుసారము వారు వర్తించ హక్కున్నదని నమ్మినవారిలో రాజగోపాలాచారిగారొకరు. మేము అనేక విషయములలో భిన్నాభిప్రాయులమైతిమి. పెక్కు విషయములందు ఏకాభిప్రాయులమై యుంటిమి. అంతమాత్రమున మాకు బయటగాని లోపలగాని వైరుధ్యము కలుగలేదు. మానవలక్షణ మెరింగి, అంతర్వీక్షణము గలిగి, నిర్లిప్తతతో మెలంగుట భారతజాతి ప్రధానలక్షణములలో నొకటియని సోదరినివేదిత పల్కిన పల్కు వీరిపట్ల యెంతయు వర్తించును. రాజకీయములందు తాను నమ్మిన మార్గమున పోవుచూ, అందు నిర్లిప్తుడై ఆధ్యాత్మిక వాసనలుగూడా ఆయన కున్నవి. రాజకీయములందు అతనిసేవ ఎంతమాత్రము తక్కువగాదు. పలుకారణములవల్ల రాజకీయవేత్తగ ఆయన ప్రతిభను నేను చిత్రింపబూనుదును. ఆయన అదోకతరహా మనిషి. అట్టి వారరుదుగ నుందురు.

రాజకీయములు నాయకత్వము

ఆధ్యాత్మికవిషయములు తప్ప రాజకీయములు, దేశభక్తి అనునవి భారతీయులకు క్రొత్తయను ఒక అపద్రమ పాశ్చాత్యదేశములకు వ్యాప్తిచెందియున్నది. మాతృ, మాతృదేశము, అన్న ప్రశంస ఋగ్వేదమునందే యున్నది 'ఉపసర్వమాతరం భూమిం.' మాతృభక్తి, మాతృదేశభక్తి మనకు క్రొత్తగావు. తరువరి రథర్వణవేదమందు 'మాతాభూమిః, పుత్రో అహం పృథివ్యాః' అని వ్రాయబడినది. భూమి మాతల్లి నేను పృథివీ పుత్రుడ ననియు దానిఅర్థము. ఎట్టి క్లిష్టసమస్యలకైనను మన పూర్వులు చిటుకులో పరిష్కరించెడివారు. ?యూర్థాసమానాం,భూయాసి అసంతాపంమే హృదయం మా అత్రతిష్ఠ పరాజ్మనాః అనునవి నాయకత్వ లక్షణములు.ఈ క్రోమమును, అక్కస్సును వెళ్లబుచ్చుకొనుట కూడదు. రాజగోపాలాచార్యులుగారు లోపల ఎంత ఉడికి పోవుచున్నను పైలక్షణము నెరిగి ఎంతయో శాంతమూర్తిగ కన్పట్టుచుండును ఎన్ని అపజయములు నిష్ఫలములు వచ్చినను, విసుగుకనపరచక ధీరుడై తాను తలపెట్టిన కార్యమును నెరవేర్చినవాడే ఉత్తమ పురుషుడు. రాజగోపాలాచార్యులుగారు జన్మతః నాయకుడు. అందుకే ఉద్భవించితి నని ఆయన నమ్మకము.

నాయకత్వం వహించవలెనని ఆ పదవి సంపాదించి, దేశమునకు గొప్పసేవ చేసెను. నాయకత్వమునకు ఉపలక్షణములైనట్టి ఆసూయ, ద్వేషము, అనసెరుంగడు. ఆయన కృష్ణపరమాత్మకేగాక, మహాత్మునకు గూడా భక్తుడు. గీతకు భాష్యమురచించి గొప్ప భాషాసేవ గావించెను. మహాత్ముడనిన నాకు పరమగౌరవము. ఆయనలక్ష్యము మాలక్ష్యము ఒకటే.అయినను మామార్గములు భిన్నములు. చాలావిషయములందు మాకు ఏకాభిప్రాయము లేదు. అతనితో గట్టిగ పోరినవారిలో నేనొకడను. పోరు అనిన మహాత్ము డిచ్ఛగించును. అందువలన నేనుకపోరితిని. ఇప్పుడు ఆయనతో పోరుచున్నాను, ఇకముందు పోరగలను (హర్షధ్వని). అట్లని ఆయనలోని ఉత్తమగుణములను గుర్తించకపోలేదు. తాను నమ్మినమార్గమే దేశమునకు ముక్తి నిచ్చునని మహాత్మునిధీమా. ఆతని శిష్యుడైన రాజగోపాలాచారిగూడా 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ' అను నార్యోక్తి ననుసరించి, గురువు ఆడుగుజాడలనే పోవుచు అతనికై ఎట్టి కష్టములనగాని త్యాగములనగానిచేయసంసిద్ధుడైయున్నాడు. విభేదముల విచక్షణను తెలిపినవాడు రాజాజీ. ఆఘటన ఘటనాసమర్థుడు.హాస్యరసప్రజ్ఞాధురీణుడు. భారతమాతృ గర్భశుక్తి ముక్తాఫలము. మతకుల సమస్యలు కలవరపరచుచున్న ఇట్టి సమయమునఆట్టివ్యక్తి లెంతయు అవసరము.

తరువరిచిత్రలేఖకుడైన శ్రీచేమకూర్ సత్యనారాయణగారికి కొంతనిధి సమర్పించబడెను.

శ్రీ టి. కె. చిదంబరనాథ మొదల్యారుగారు రాజాజీ రామునివంటి వారనియు, త్యాగమూర్తి అనియు తెలిపిరి.

శ్రీ సి. జగన్నాథం పంతులుగారు రాజగోపాలాచారిగారు గొప్ప వక్త, ప్రతిభాశాలి అనియు, వారిది సమానమైన ఉజ్జీగల ప్రతిభాగరిష్ఠులు డా॥ పట్టాభిగా రొక్కరే అనియు, రాజాజీ మహాత్మునికి భృత్యుడు, భక్తుడు అనియు, గాంధీజీ కానని వాడు కాడనియు అతిని నూతనొనిపోవుటకు రాజాజీ అంతకన్న కానని వాడు కాడనియు నూలు పోసుపై స్వరాజ్యము ఆధారపడియున్నదని వారన్న దానిలో సత్యేతరము లేదనియు, మా లక్ష్యము ఒకటే, మా మార్గములు వేరు మా దారి మాదేమీ దారిమీదే అని చెప్పినన్నాళ్లు, ఒక త్రాటిపై భారతీయులు నడవనంతవరకు భారత మాత దాస్యశృంఖలములు వీడవనియు, రాజగోపాలాచారిగారిని ఆదర్శముగ నుంచుకొని మహాత్ముని ఆడుగు జాడలనే పోయినగాని స్వరాజ్యము రాదని గుర్తింపవలెననిరి.

బి. జగన్నాథదాసుగారు, రాజాజీ గుణగణములను ప్రస్తుతించిరి. శ్రీ మోటూరి సత్యనారాయణగారు చిత్రపటమును స్వీకరించుచు చిత్రకారుని రచనను ప్రశంసించిరి.

డా. సుబ్బరాయన్ గారు, రాజాజీ ఎప్పటికిని నాయకుడుగనే యుండగలడ ని యు, తాము వారి శిష్యులమనియు, నేడు కృష్ణజన్మస్థానమందున్న ఆరాజాజీయే స్వతంత్ర భారతవర్ష ప్రధానిగ నుండగల డ ని యు, అప్పుడు ఇప్పటి నెలుసుకుమారుడు రామస్వామయ్యరుగారు వారి సహచరమంత్రిగా ఉండగలడనియు, రాజాజీ ధిషణాసామర్థ్యమును తెలిసిన ఒక ఐరోపీయుడు ఆయన దేశరక్షణ మంత్రిగానున్నా ఎంత ప్రతిభను చూపునో బ్రిటిషువారు గ్రహించలేకుండిరని తెలిపెననియు, కాంగ్రెసు తిరిగి మంత్రిపదవుల త్వరలోనే స్వీకరించుననియు, మహాత్ముని మార్గమే మనకు ముక్తి నివ్వగలదనిరి.

మహాత్మాగాంధీ, రాజేంద్రప్రసాద్, సరోజినీదేవి, ఎం. ఎస్. ఆణీ, సర్ సి. వి. రామన్, ముత్తావెంకట సుబ్బరావు, చక్రవర్తి నరాయణ ఎస్. సత్యమూర్తి మొదలగు ప్రముఖుల సందేశములు నంపిరి.

కె. బి. సుందరాంబాళ్ గారు రాజాజీ మహాత్ముని తరముకాని సమస్యలను చిటికలో పరిష్కరించి, తాను చెప్పినట్లు చేయించగల శక్తిగలవాడనియుమహాత్మునికన్న ఒకవాసి రాజాజీ దేవై చెయ్యిఅనియు చెప్పి మంగళము పాడుటతో సభ ముగిసెను.

హిందూస్థానుటైమ్సు

కోర్టుధిక్కరణ కేసు

న్యాయస్థానోద్యోగుల సాక్ష్యం

కోర్టులో యుద్ధనిధివసూళ్లు

అలహాబాదు హైకోర్టులో విచారణ

అలహాబాదు, సెప్టెంబరు 15:—

"అలహాబాదు హైకోర్టు క్రొత్త ప్రధాన న్యాయమూర్తి సర్ యిక్బలు అహమదుగారు సంయుక్తరాష్ట్రాలలోని అన్ని న్యాయస్థానాలమీదను తనకుగల పరిపాలనాధికారముతో 'న్యాయశాఖాధికారులందరు యుద్ధనిధులకు ధనమును సమకూర్చవలెను' అని సర్కులరును పంపారన్న వార్త నిజమయినట్లయితే, ప్రజలదృష్టిలో న్యాయస్థానాల ప్రతిష్ఠను తక్కువగా చేసేపనిని సర్ యిక్బలుగారు చేశారని చెప్పక తప్పదు. ప్రభుత్వోద్యోగులు కాని వ్యక్తులున్నూ, ప్రజాసంఘములవారున్నూ యుద్ధ నిధులకు ధనసహాయం చెయ్యడానికి ప్రజల కిష్టముంటే వారు ధనమియ్యవలెనని మాత్రమే ప్రజలను కోరవలెను. ఈలాను ప్రజలను కోరడానికి ప్రభుత్వ కార్యనిర్వాహకాధికారులను నియమించడమే చాలా తప్పపని- అటువంటప్పుడు ధనమిమ్మని ప్రజలను కోరడానికి న్యాయశాఖాధికారులను నియమించడం మిక్కిలి గొప్ప తప్పపని అనడానికేమీ సందేహంలేదు."అనే విమర్శ "ప్రస్తుత కాలవిమర్శలు" అనే శీర్షికక్రింద 1931 ఆగస్టు 6వ తేదీని వెలువడినవి హిందూస్థాను టైమ్సు పత్రికలోవుంది. ఈలాటి విమర్శను ఈపత్రికలో ప్రకటించడానికి అంగీకరించడంవల్ల పత్రికా సంపాదకుడు దేవదాసుగాంధీగారు న్యాయస్థానమునగౌరవపర్చడమనే (కంటెంప్టు ఆఫ్ కోర్టు) నేరంచేశారని ఆయనమీద అలహాబాదు హైకోర్టులో కేసు చేశారు.

ఈవారం ఖుదయం ప్రధాన న్యాయమూర్తి సర్ యిక్బలు అహమదు, న్యాయమూర్తి కాలిస్టరుగార్లు ఈ కేసును విచారణ చేశారు.

దేవదాసు గాంధీగారు మోపినేనిందలలో చాలాభాగం నిజమైనవికావని తెలుపబడినందున హరిశంకర విద్యార్థిగారినీ మీరటులో డిస్ట్రిక్టు అండు సెషన్సుజడ్జీగావున్న అహమదు హుస్సేను ఐ. సి. ఎస్. గారినీ యీవారం పబ్లికు కోర్టులో ప్రమాణంచేయించి విచారణ చేశారు. వీరిమీదనే చాలా నిందలు మోపబడెను. సర్ తేజబహదరు సప్రూగారు దేవదాసుగాంధిగారి ప్రధాన న్యాయవాదిగా వీరిని క్రాసు ఎగ్జామినేషను చేశారు. ఈ నెల 25వ తేదీకి కేసు వాయిదా వేయబడెను. ఆ తేదీని దేవదాసుగాంధిగారు తన సాక్షులను హాజరు పెడతారు.

దేవదాసుగాంధిగారి ఆఫిడవిటు

ఈ విమర్శ తన పత్రికలో పడడానికి తానొక్కడనే బాధ్యుడనని తెలుపుతూ దేవదాసుగారీవారం కోర్టులో యీలాను ఒక అఫిడవిటును దాఖలు చేశారు.

"మీరటులోవున్న నావిలేఖరి ఆర్. ఎల్. సింఘలుగారు నాకొకవార్తను పంపాడు. మీరటులో సెకండు అడిషనలు సెషన్సుజడ్జీగావున్న హరిశంకరవిద్యార్థిగారి కోర్టులో పకహత్యకేసులో విద్యార్థిగారు తీర్పుచెప్పారు. ఇది 31 జూలై 1941 వ తేదిని జరిగింది. ఆనాడు సింఘలుగారు కోర్టులో జరిగిన సంగతులను గురించి నాకు వ్రాశారు" "ఈ కేసులో 20 మంది ముద్దాయిలున్నారు. వీరు హత్య చేశారని కేసు చేయబడెను. వీరిలో నలుగురికి విద్యార్థిగారు యావజ్జీవద్వీపాంతరవాసశిక్షవేశారు. మరి 16 మందికి శిక్షవేయవలసి వుంది. యుద్ధసన్నాహాలలో సహాయం చెయ్యవలసిందని గవర్నరు ప్రధానన్యాయమూర్తిని కోరాడు. యుద్ధనిధులకు ధనమును సమకూర్చవలెనని ప్రధాన న్యాయమూర్తి మాకు వ్రాశాడు గనక మేము ధనమును సమకూర్చవలెను. ఈవిషయంలో మీరు నాకు సహాయం చెయ్యవలెను." అని పబ్లికు కోర్టులో జడ్జీ విద్యార్థిగారప్పుడు చెప్పారు. కోర్టులో వున్న న్యాయవాదులున్నూ, కక్షిదారులున్నూ వెంటనే కలిసి ఆలోచించారు. ఆనిముషంలో అక్కడ 20 రూ॥ లభించినాయి. వారు దానిని జడ్జి బల్లమీద వుంచారు. "మరి 150 రూపాయలకూడా వసూలుచేయబడెను. ఆ మొత్తమును రేపు వుదయం దాఖలుచేస్తాను" అని హత్యకేసులోని కొంతమంది ముద్దాయిలతరఫున వాదించిన వక న్యాయవాది అప్పుడే జడ్జితో చెప్పాడు. ఇత డీలాగు చెప్పినతరువాత "తక్కిన 16సురు నిర్దోషులని నా అభిప్రాయంనకన వారిని విడుదలచేయవలెను అని వెంటనే విద్యార్థిగారు తీర్పుచెప్పారు" అని సింఘలుగారు నాకు వ్రాశారు. దీనిమీద ఆధారపడి యీవిమర్శను నేను నాపత్రికలో ప్రకటించాను.

'31-7-41 వ తేదీని కోర్టులో నేనీలాను చెప్పినమాట నిజమే'. అని జడ్జీ విద్యార్థిగారు మీరటు డిస్ట్రిక్టు అండు సెషన్సుజడ్జీ అక్బరు హుస్సేనుగారివద్ద ఒప్పుకొన్నారు. అప్పుడు కే. ఎస్. బెనర్జీగారనే న్యాయవాది అక్కడ వున్నాడు. విద్యార్థిగారు కోర్టులో యీలాను చెప్పలేదని ఒక జూనియరులాయరు విద్యార్థిగారి బలవంతంమీద వ్రాతమూలకంగా కోర్టులో ఒక స్టేటుమెంటును దాఖలు చేశాడు. ఈ వార్తయు న్నూ విమర్శయు న్నూ నాపత్రికలో వెలువడినతరువాత జడ్జివిద్యార్థిగారు మీరటులో నావిలేఖరియైన సింఘలుగారికితన స్టేనోగ్రాఫరుద్వారాకబురుపంపారు సింఘలుగారు విద్యార్థిగారివద్దకు వెళ్లారు. "ఆవారం కోర్టులో జరిగిన సంగతులే సరిగా హిందూస్థాను టైమ్సుపత్రికలో ప్రకటించబడెను. దీనినిగురించి యిటుపైని విచారణ జరిగేయెడల మీరు నాపేరు చెప్పకండు. అని విద్యార్థిగారు సింఘలుగారితో చెప్పారు." అని దేవదాసుగారు తన ఆఫిడవిటులో వ్రాశారు.

ఈనెల 9వ తేది మొదలు అలహాబాదు హైకోర్టులో యీజడ్జీలిద్దరు యీ కేసును విచారణ చేశారు. దేవదాసుగారు నేరం చేశారని నిశ్చయించారు. ఈవారం యీకేసులో తీర్పుచెప్పబడునని 9వ తేదిని జడ్జీలు కోర్టులో చెప్పారు. ఈవారం హైకోర్టుజడ్జీ విద్యార్థిగారినికోర్టుసాక్షిగావిచారణచేశారు. తనపైనిమోపిన ఆరోపణలలో చాలాభాగం నిజమైనవి కావని విద్యార్థిగారు చెప్పారు.

"పత్రికలో వ్రాయబడ్డకితిగా నేనకోర్టులో చెప్పలేదు. యుద్ధంలో గాయములు తగిలిన సోల్జరులకున్నూ, వారి కుటుంబములకున్నూ సహాయం చేసేందుకు దేర్పరచబడిన యుద్ధనిధులకు ధనము నియ్యడమే ఉత్తమమైనదానం" అనిమాత్రమే నేను కోర్టులో చెప్పాను. కోర్టులో 200 రూపాయలు వెంటనే వసూలైనమాట నిజమేగానిఆ మొత్తమును నా బల్లమీద పెట్టారన్నసంగతి నిజం కాదు. కోర్టులో గవర్నరుగారు ప్రధాన న్యాయమూర్తి పేరును నేను చెప్పనేలేదు. నేనాలాను కోర్టులో చెప్పలేదని. వ్రాతమూలకంగా పంతొకాలువేసి వ్రాసియిచ్చాం డ ని నేను 1-9-41 వ తేదీని కొంతమంది సీనియరులాయరులతోను, కొంతమంది జూనియరులాయరులతోను చెప్పాను. వారందరు ఆలాను వ్రాసియిచ్చారు కాని, ఆలాను వ్రాయించడం సరియైనపద్ధతి కాదేమో అని నాకు తరువాతతోచింది. అందువల్ల వాటినన్నిటిని తగులబెట్టివేశాను. నేను సింఘలుగారికి కబురుపంపినమాట నిజమే గాని సింఘలుగారు నావద్దకు రానేలేదు గనక దేవదాసుగారి పత్రికలోపడిన వార్తనుగురించి నేను సింఘలుగారితో, యెన్నడు మాట్లాడనే లేదు. 'యుద్ధనిధికి నేను పబ్లికు కోర్టులో ధనమును వసూలు చేశాను.' అని నేను మీరటుజిల్లాజడ్జి అక్బర్ హుస్సేన్ గారితో చెప్పినమాట నిజమే. నే నాలాను చేసినందుకు చాలా విచారిస్తున్నాను" అని చీఫు ఎగ్జామినేషనులో విద్యార్థిగారు చెప్పారు. తరువాత సర్ తేజబహదర్ గారు విద్యార్థిగారిని క్రాసుఎగ్జామినేషనుచేశారు.

హత్యకేసు తీర్పులో అమలుకు సంబంధించిన భాగమును నేను కోర్టులో చదివాను. 20 మంది ముద్దాయిలలోను నలుగురికి శిక్ష వేశాననిన్నీ, తక్కిన 16 మందిని విడుదలచేశాననిన్నీ నేను తీర్పును చదవడంతోపాటే చెప్పేశాను. తరువాత నేను యుద్ధనిధికి ధనమియ్యవలసిందని కోర్టులో చెప్పాను. అంతకుపూర్వం కొన్నిక్రిమినలు కేసులవిచారణ జరిగినప్పుడుకూడా నేను కోర్టులో యుద్ధనిధికి ధనమును వసూలు చేశాను. వెనుక వకసారి 50 రూపాయలు లభించాయి దానిని యుద్ధనిధులకార్యదర్శికి పంపించాను. ఈ 20 మంది ముద్దాయిల కేసులో తీర్పుచెప్పినరోజున 200 రూపాయల కరెన్సీనోట్లు లభించాయి. కాని వాటిని నా బల్లమీద పెట్టలేదు. నేనానోట్లను చూశాను. ఆ నోట్లను న్యాయవాది బెనర్జీగారుగాని మరివక న్యాయవాదిగాని లెక్కపెడుతూ వుండగా నేను చూడలేదు.

అలహాబాదు హైకోర్టులో కంటెంప్టు ఆఫ్‌కోర్టు కేసులో తీర్పుచెప్పబడిన తరువాత శ్రీ యీ 200 రూపాయలకు రసీదుయియ్యబడునని యెవరుచెప్పారో నాకు తెలియదు. ఈవార్త దేవదాసుగారి పత్రికలో పడిన సంగతి నాకు తెలిసింది. ధనము కోర్టులో నే వసూలు చేయబడెననిన కథనమును గూర్చిన వాక్యాలు మాత్రం నాకు సంబంధించినవే అని నేను నిశ్చయించాను. 'అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఒక సర్కులరును పంపించి వుండవచ్చును' అనేవాక్యం దేవదాసుగారి పత్రికలో శీర్షికలలో వుంది. అటువంటి సర్కులరును ప్రధాన న్యాయమూర్తి నాకు పంపలేదు. పత్రికలో శీర్షికలలో మాత్రమే సర్కులరును గురించిన వాక్యం వుందిగాని నా కోర్టులో విచారణకు సంబంధించిన భాగంలో ఆ వాక్యంలేదు. సింఘలుగారితో మాట్లాడవలెనని నేను ముఖ్యంగా కోరాను. నాస్టెనోగ్రాఫరును సింఘలుగారివద్దకు పంపాను గాని ఫలానా విషయములను గురించి నేను సింఘలుగారితో మాట్లాడవలెను అని నేను స్టెనోగ్రాఫరుతో చెప్పలేదు. సింఘలుగారు నావద్దకు రానేలేదు. ఈ విషయమును గురించి సింఘలుగారితో నే నెన్నడు మాట్లాడలేదు.

ఈ నెల మొదటి తేదిని జిల్లాజడ్జీ అక్బరు హుస్సేనుగారు నాకు కబురుపంపారు.ఆ నాడు నేను వారితో మాట్లాడాను. నామీద మోపబడిన నిందలను గురించి ఆ నాడే నాకు మొదటిసారి తెలిసింది. 31-7-41 వ తేదిని నా కోర్టులో జరిగిన సంగతులన్నిటిని నేను జిల్లా జడ్జీతో చెప్పేశాను.

1941 జూలై 31 వ తేదీ మొదలు 1941 సెప్టెంబరు 2 వ తేదీలోగా హత్యకేసులో మొత్తం 450 రూపాయలు వసూలైనాయి. న్యాయవాదులు వ్రాతమూలకంగా స్టేటుమెంటుల నియ్యకలెనని వారిని నేను బలవంతపెట్టలేదు. 31-7-41 వ తేదీని కోర్టుకు వచ్చిన న్యాయవాదులందరు మనఃపూర్వకంగానే స్టేటుమెంటులను వ్రాసియిచ్చారు. ఆ స్టేటుమెంటులను నేను జిల్లాజడ్జీకి చూపించాను. 31-7-41 వ తేదీని సింఘలుగారును కోర్టుకు రాలేదనే నేననుకుంటున్నాను. నామీద ద్వేషంవల్ల కాకయే దోషారోపణ వల్ల నే యీ అసత్యవార్త హిందూస్థాను టైమ్సు పత్రికలో ప్రకటించబడిందని నేననుకున్నాను.

ప్ర. న్యా.—మీరు యుద్ధనిధికి ధనమును వసూలుచేయవలసిందని మరెవరన్నా మిమ్మలను కోరారా? లేక మీ అంతట మీరే వసూలు చేస్తున్నారా?

విద్యార్థి:—నా అంతట నేనే వసూలుచేస్తున్నాను. యుద్ధనిధులు కార్యదర్శికూడా నన్ను ప్రోత్సాహపరిచాడు. నేను శ్రద్ధగా పనిచేస్తూనే వున్నానని నేను కార్యదర్శితో చెప్పాను.

అని క్రాసుపరీక్షలో జడ్జీ విద్యార్థిగారు చెప్పారు.

జిల్లా జడ్జీ సాక్షివిచారణ

"హిందూస్థాను టైమ్సుపత్రిక వ్యవహారంలో సాక్ష్యం చెప్పవలసిందని నన్నడుగుతున్నారు. నాకు స్వయంగా దానినిగురించి యేమీ తెలియదు." అని మీరటు న్యాయవాదులలో ఒకరైన బెనర్జీగారు నాతో చెప్పారు. జడ్జి విద్యార్థిగారు కూడా అప్పుడే నాతో మాట్లాడారు. విద్యార్థిగారన్ని విషయాలు దాపరికంలేకుండా నాకు తెలియజేశారు. "నేను గురుద్దేశంలేకుండానే ధనమును వసూలుచేస్తాను. నేను కోర్టులో గవర్నరు పేరును ప్రధాన న్యాయమూర్తి పేరును చెప్పనేలేదు. కృతజ్ఞతను తెలుపడానికి ధనమును వసూలు చేయవలసిందని నేను కోరాను" అని విద్యార్థిగారు నాతో చెప్పారు. "వ్రాతమూలకంగా స్టేటుమెంటులనియ్యవలెనని విద్యార్థిగారు న్యాయవాదులను బలవంతపెడుతున్నారు అని సింఘలుగారు టెలిఫోనులో నాతో చెప్పారు. అని హిందూస్థాను టైమ్సు పత్రికతో సంబంధంగల భరద్వాజగారు నాతో చెప్పారు. "నేనుదీనిని నమ్మను అని నేను భరద్వాజగారితో చెప్పాను" అని చీఫు ఎగ్జామినేషనులో జిల్లా జడ్జి అక్బరు హుస్సేనుగారు చెప్పారు. తరువాత సర్ తేజబహదరుగారు జిల్లాజడ్జిని క్రాసుఎగ్జామినేషను చేశారు.

"31-7-41 వ తేదీని నేను కోర్టులో వున్నట్టు సాక్ష్యం చెప్పవలసిందని నన్నడుగుతున్నారు. విద్యార్థిగారావాడు యేమి చెప్పారో నాకు తెలియదు. నేను స్వయంగా వినలేదు అని బెనర్జీగారు నాతో చెప్పారు" అని క్రాసు ఎగ్జామినేషనులో జిల్లా జడ్జీ హుస్సేనుగారు చెప్పారు. (అ. ప్రె.)

ది 20-9-41 వ తేదీ శనివారం నుంచి
క్రౌన్ లో
"వేదవతి" లేక "సీతా జననం"
—: తారలు: —
యం. ఆర్. కృష్ణమూర్తి, పి. జి. వెంకటేశన్, యన్. యస్. కృష్ణన్, టి. వి. మధుం,
కోలార్ రాజ, సింహాళం తవమణి దేవి.
ప్రతిదినము 3 ఆటలు
శ్యామల పిక్చర్సువారి తయారు. విజయమారుతి వారి విడుదల.

న్యూ గోల్డు తయారు చేయు విధము
ముందు మీరు యీ న్యూగోల్డు (ఇమిటేషన్ గోల్డు) చేయు విధము, అతుకుట, దానితో అభరణములు చేయుట యెవ్వరికిని చెప్పమని ప్రమాణము మీద ఒప్పుకొన్నచో దానిని మీకు వుచితముగా తెల్పుదును. ఈ న్యూ గోల్డు యిప్పుడు తులం రు. 2 లు, మొదలు రు. 5 లు, వరకు అమ్ముబడుచున్నది. ఇటీవద్ద తయారు చేసుకొన్నచో, తులము 2 పైసలసుమ. పోస్టల్, ప్రకటన ఖర్చులకు గాను రు. 2-8-0 లు, మనియార్డరు ద్వారా పంపుడు లేక వి. పి. పి. ద్వారా పంపుమని వ్రాయుడు. ఈ ప్రక్రియతో పాటు 3 తులాలు న్యూ గోల్డు పార్సిలులో పంపబడును. త్వరగా వ్రాసుకొనుడు. 30 9-41 వ తేదీ వరకే యీ గడువు. తరువాత పంపబడవు. (2-125)
Prof. Baxi Ram (New Gold Specialist & Manufacturer)P. B, 31 (A, P.) Amritsar.

రూ 1600 లు బహుమతి.

సిద్ధ
వశీకరణ
కవచము
పురుషుడుగాని, స్త్రీగాని, ఎంత కఠినమనస్కులైనను మిమ్ము ప్రేమింతురు. రాగికేసు వెల రూ. 1—14—0, మూడు ఒకే పర్యాయము రూ. 4—15—0, వెండికేసు రూ. 2—10—0, బంగారుకేసు రూ. 6—4—0.
మహాలక్ష్మి యంత్రము:—దుష్టగ్రహముల బలమును పోగొట్టి, కొలువు—వ్యాపారము—పరీక్షలు—వ్యాజ్యము—లాటరీ—ఆరోగ్యము, సంపదలందు జయముగూర్చును, సంతానము కలుగును. శత్రువులు లొంగిపోదురు. బిడ్డలను కోరువారు రెండుయంత్రములను కొనవలెను, ఒకటి పురుషుడును, రెండవది స్త్రీయును ధరించవలెను. రాగికేసు రూ. 1—14—0 ఒకేసారి మూడు యంత్రములు రూ. 4—15—0, వెండికేసు రూ. 2—10—0, బంగారుకేసు రూ. 6—8—0, నాల్గుకోర్కెలు ఫలించవలెనన్న శక్తివంతమగు ప్రత్యేక యంత్రము నెం 4 ను అడుగుడు. వెల రూ 5 లు. విదుకంటె హెచ్చుకోర్కెలు సిద్ధించవలెనన్న అపారశక్తిగల ప్రత్యేక యంత్రము నెం 5 ను అడుగుడు. వెల రూ 5—15—0 లు. ఏదికొన్నను పోస్టేజి వేరు.
మరా:—ఇది నిజముకాదని రుజువుచేయుచో రూ 1600 లు బహుమాన మివ్వబడును. పనిచేయనిచో గర వాపసుచేయబడును. దీనికి అనుష్ఠింపవలసిన యేలాటి కఠిననియమములు లేవు. 1 (2-135)
SHRI MAHATMA ASHRAM,
(A. P. M.) JULLUNDUR CITY.

(3- వ పేజీ తరువాయి)

మరొకదేశము ప్రతిఘటించుట ప్రయోజనకారికాదు. యూరోపును ఆక్రమించుకొన్న ఈవిజృంభణమును, స్వాతంత్ర్యమును వాంఛించు దేశములన్నియకలసి ఏకకాలమున అన్నిచోట్లను ఎదిరించుట అవసరము గనుక ఇతర ప్రజాస్వామిక దేశములతో కలసి అమెరికా సంయుక్తరాష్ట్రములు ఈ కార్యమును నిర్వహింప జూచుచున్నది. ఆ దేశములకు సప్లయిలను పంపుట అందుకొరకే.

నూరుకోట్ల డాలర్ల బాంబర్లు

నూరుకోట్ల డాలర్ల బాంబరు విమానములు తయారగుచున్నది.

లెక్కల వివరములు

అరువు కవులు చట్టము ననుసరించి కోరియుండిన 7 నూర్లకోట్ల డాలర్లలో 628 కోట్ల డాలర్లు ఏరీతిగా ఖర్చుపెట్టవలెనో నిర్ణయమైనది. ఇప్పటి ఆగస్టు నెలాఖరు ఇతర దేశములకు అరువుగాను కవులుపద్ధతి మీదను పంపబడిన సప్లయిల విలువ 190447670 డాలర్లు పంపబడిన కొన్ని ఆయుధములును వెంటనే పంపబడనున్న సప్లయిల యొక్కయు విలువ 9,87946701 డాలర్లు. ఇప్పుడు డబ్బుపుచ్చుకొనకుండ ఆదేశములు యుద్ధనావలకు చేసినమరమ్మతులు మొదలగు వాటికి ఖర్చయిన మొత్తం 78169377 డాలర్లు. ఇంకను తయారుఅగుచున్న సరకులవిలువ 1620 లక్షలడాలర్లు.

గత మూడునూసములకు లెక్కలు